## విలేకరులు కావలెను

పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

ఈ క్రింది నెంబర్ల ను ఫొన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com


### తీన్మార్ ప్రేరణ ప్రశ్న..


సమాజంలో అడుక్కునే వాళ్ళ పట్ల..
ఆనాధల పట్ల ప్రభుత్వాలు
పట్టించుకోవెందుకని..?
వారికి ఓటు ఉండదనా..?
వారు ఎవరినీ ప్రశ్నించరనా..



రెడ్డి. శేఖర్
ఎడిటర్,
తీన్మార్ దినపత్రిక


ములుగు | సంపుటి : 02 | సంచిక : 96 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 07 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# 12 రోజులకే పదోన్నతి

## శీర్షిక పై వరుస కథనాలు..

- కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదుపై స్పందన కరువు..!
- ఉద్యోగిపై అభియోగానికి నేటికీ చర్యలు శూన్యం..?
- ఉద్యోగిని కాపాడాలని చూస్తున్నదెవరు
- పదోన్నతిపై అంతు చిక్కని అనుమానాలు
- ఎంక్వయిరీ "ఇంకా" జరుగుతుందా..?
- ఆలస్యమే అదునుగా స్థాన చలనానికి ముమ్మరంగా సన్నాహాలు

తీన్మార్ న్యూస్ ప్రత్యేక కథనం తీన్మార్ న్యూస్






పూర్తి వివరాలతో మీ ..
తీన్మార్ దినపత్రిక
మరుసటి సంచికలో..

'12 రోజులకే పదోన్నతి శీర్షిక పై అధికారుల నుండి స్పందన కరువైంది.. ఇది ఇలా ఉండగా స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలతో సదరు వ్యక్తి (అభియోగాన్ని ఎదురుకొంటున్న వ్యక్తి) స్థాన చలనానికి సన్నాహాలు జరుగుతున్నాయనేది విశ్వసనీయ సమాచారం. సమాచార హక్కు దరఖాస్తుపై నిర్లక్ష్యానికి కారణాలేంటి.. ఎంక్వయిరీ అని అంటూ నెలలు గడుస్తున్నా రాని క్లారిటీ పై అనుమానాలు.. ఉన్నఫలంగా స్థాన చలనం ఎందుకు.. అధికారుల అండదండలు లేకుండానే ఇంతటి తతంగం జరుగుతున్నదా..? సదరు వ్యక్తిని కాపాడుతున్నారా..?

- తీన్మార్ న్యూస్, నల్గొండ జిల్లా, '



2 లో..

## రైలు ప్రమాదంలో విద్యుత్ షాక్‌తోనే 40 మంది మృతి

పర్యవేక్షించిన రైల్వే అధికారి వెల్లడి
ప్రమాదం మానవ తప్పిదా.. ఉద్దేశపూర్వకమా అనే కోణంలో ఎంక్వయిరీ



2లో

## ఉచిత బస్సు ప్రయాణానికి కర్ణాటక ప్రభుత్వం విధి విధానాలు జారీ

ఇకనుండి బస్సుల్లో మహిళలకు ఉచితం
శక్తి స్మార్ట్ కార్డు కోసం దరఖాస్తులు ఆహ్వానం

## కాదని నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి రెడీ

- రూ.3 లక్షలు కమిషన్ తీసుకుని దళితబందు ఇవ్వలేదా..
- వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం మాజీ పీసీసీ చీఫ్ వి.హనుమంతరావు



2లో



## రేషన్ డీలర్లతో సర్కారు చర్చలు సఫలం

నేటి నుంచి యధావిధిగా రేషన్ పంపిణి
యధావిధిగా తెరుచుకోనున్న రేషన్ షాపులు



2లో

## తెలంగాణ యూనివర్సిటీలో ఏసీబీ దాడుల కలకలం

అక్రమాల ఆరోపణల నేపద్యంలో ఏసీబీ కన్ను
ఫైళ్లను పరిశీలిస్తున్న అధికారులు



2లో

## జగిత్యాలలో ఈదురు గాలులు ఉరుములతో వర్షం బీభత్సం

విద్యుత్ సరఫరాకు అంతరాయం

## 12 రోజుల్లో ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ మృతి

మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు
అసలేం జరుగుతుందో తెలియక భయాందోళనలో అభ్యర్థులు



2లో

## నగరంలో చేప ప్రసాదం

పంపిణీకి ఏర్పాట్లు పూర్తి
9న మృగశిర చేప ప్రసాదం ప్రారంభం
తలసాని శ్రీనివాస్ యాదవ్



2లో



2 లో..

## ఒక్కరోజు ఎస్పైగా స్వాతి

స్వాతి కోరికను తీర్చిన మంత్రి జగదీష్



# కర్ణాటకలో మరోసారి ఎన్నికల నగారా

## మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి

**తీన్మార్ న్యూస్ డెస్క్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** మొన్నటికి మొన్న అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొంది కర్ణాటక. 224 అసెంబ్లీ స్థానాలకు కిందటి నెల 10వ తేదీన ఒకే విడతలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయాన్ని సాధించింది. 135 స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అప్పటివరకు అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ 66 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది. కుమారస్వామి సారథ్యంలోని జనతాదళ్ (సెక్యులర్)- 19, ఇతరులు నాలుగు చోట్ల విజయం సాధించారు. సరిగ్గా నెలన్నర రోజుల వ్యవధిలో కర్ణాటకలో మరోసారి ఎన్నికల నగారా మోగింది. శాసన మండలిలో ఖాళీగా ఉన్న మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ కొద్దిసేపటి కిందటే షెడ్యూల్‌ను విడుదల చేసింది. ముగ్గురు శాసన మండలి సభ్యులు తమ సభ్యత్వానికి రాజీనామా చేయడం వల్ల ఈ ఎన్నికలు అవసరం అయ్యాయి. బీజేపీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్సీలు- బాబూరావ్ చించనాసుర్, రామచంద్రప్ప శంకర్, లక్ష్మణ సవాది తమ సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వారిలో బాబూరావ్ చించనాసుర్ మార్చి 20వ తేదీన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఏప్రిల్ 12వ తేదీన ఆర్ శంకర్, అదే నెల 14వ తేదీన లక్ష్మణ సవాది.. శాసన మండలి ఛైర్మన్‌కు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బాబూరావ్ చించనాసుర్, లక్ష్మణ సవాది- అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. అథణి నుంచి పోటీ చేసిన లక్ష్మణ సవాది ఘన విజయం సాధించగా గుర్మిట్‌కల్ నుంచి బరిలోకి దిగిన బాబూరావ్ ఓటమి పాలయ్యారు. బాబూరావ్- 2024 జూన్ 17, ఆర్ శంకర్- 2026 జూన్ 30, లక్ష్మణ సవాది- 2028 జూన్ 14వ తేదీ నాటికి పదవీ కాలం ముగియాల్సి ఉంది. ఈ లోపే వారు తమ శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేయడం వల్ల ఉప ఎన్నికలు అవసరం అయ్యాయి. ఈ మూడు స్థానాలు కూడా ఎమ్మెల్యేల కోటాకు సంబంధించినవి. దీనికి ఈ నెల 20వ తేదీన నామినేషన్ పత్రాలను దాఖలు చేయాల్సి ఉంటుంది. నామినేషన్ పత్రాల ఉపసంహరణ గడువు ఈ నెల 23వ తేదీ. ఈ నెల 30వ తేదీన పోలింగ్‌ను షెడ్యూల్ చేసింది ఈసీ. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. అదే రోజు సాయంత్రం ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. ఎమ్మెల్యేల కోటాలో జరగాల్సిన ఎన్నికలు కావడం వల్ల అధికార కాంగ్రెస్ పార్టీకి ఈ మూడు స్థానాలను కూడా గెలుచుకోవడం నల్లేరు మీద నడకే అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. అభ్యర్థుల ఎంపికపై త్వరలో కసరత్తు చేయనుంది.

# కాదని నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి నేను రెడీ

**మాజీ పీసీసీ చీఫ్ వి.హనుమంతరావు**



**హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** దళితబంధులో కమిషన్ తీసుకోవడం లేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకోవటానికి తాను సిద్ధంగా ఉన్నట్లు మాజీ పీసీసీ చీఫ్ వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక వైపు దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని మరో వైపు రైతుల పట్ల కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర వెళ్లి కిసాన్ సర్కార్ అని ప్రగల్భాలు పలకటం కాదని రాష్ట్రంలో బాధ పడుతున్న రైతుల కన్నీళ్లు తుడవాలన్నారు. రూ. 2 లక్షలు తీసుకుని డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదా అని రూ.3 లక్షలు కమిషన్ తీసుకుని దళితబంధు ఇవ్వలేదా.. అంటూ ప్రశ్నలు కురిపించారు. నూతన సచివాలయం వద్దకు సాధారణ ప్రజలు కాదు కదా, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా ఆంక్షలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి వస్తాయని అనుకుంటున్నాయని.. కానీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేటలో పెద్ద ఎత్తున బీసీ గర్జన సభ పెట్టాలని ఆలోచిస్తున్నట్లు వీహెచ్ పేర్కొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణానికి కర్ణాటక ప్రభుత్వం విధి విధానాలు జారీ

### ఇకనుండి బస్సుల్లో మహిళలకు ఉచితం, శక్తి స్మార్ట్ కార్డు కోసం దరఖాస్తులు ఆహ్వానం

**బెంగళూరు, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం విధి విధానాలు జారీ చేసింది. ఉచిత సేవలను వినియోగించుకోవాలనుకునే మహిళలు శక్తి స్మార్ట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం తెలిపింది. అలాగే, ఉచిత బస్సు సేవలను అనుమతించని బస్సుల జాబితాను కూడా ప్రకటించింది. ప్రభుత్వ జీవో ప్రకారం ఉచిత బస్సు ప్రయాణ సేవలు మహిళలు, థర్డ్ జెండర్ (హిజ్రాలు)కు కూడా వర్తిస్తుంది. ఈ నెల 11 నుంచి ఉచిత సేవలు అందుబాటులోకి వస్తాయి. మూడు నెలల్లో స్మార్ట్‌కార్డుల పంపిణీ పూర్తవుతుంది. స్మార్ట్‌కార్డులు చేతికి అందేవరకు కర్ణాటక ప్రభుత్వం జారీచేసిన నివాస ధ్రువీకరణ పత్రాన్ని చూపించి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. స్మార్ట్‌కార్డుల వల్ల మహిళలు ప్రయాణం చేసే దూరాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఏసీ బస్సులు, అంతర్రాష్ట్ర లగ్జరీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతి లేదు. రాజహంస, వజ్ర, వాయువజ్ర, నాన్ ఏసీ స్లీపర్, ఐరావత, ఐరావత క్లబ్ క్లాస్, ఐరావత గోల్డ్ క్లాస్, అంబారీ, అంబారీ డ్రీమ్ క్లాస్, అంబారీ ఉత్సవ్, ఫ్లై బస్, ఈవీ పవర్ ప్లస్ ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి లేదు. బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (బీఎంటీసీ) బస్సుల్లో సగం సీట్లు మహిళలకు, సగం సీట్లు పురుషులకు కేటాయిస్తారు.

# తెలంగాణ యూనివర్సిటీలో ఏసీబీ దాడుల కలకలం

### అక్రమాల ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ కన్ను, ఫైళ్లను పరిశీలిస్తున్న అధికారులు

**నిజామాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** నిజామాబాద్ యూనివర్సిటీలో ఏసీబీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. యూనివర్సిటీలో గత కొంత కాలంగా అక్రమాలపై వెల్లువెత్తుతున్న ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు జరుగుతున్నాయి. యూనివర్సిటీలో ఫైళ్లను అధికారులు పరిశీలిస్తున్నారు. యూనివర్సిటీలో అక్రమ నియామకాలు, అక్రమ లావాదేవీలు జరిగాయని ఈసీ చర్యలకు దిగింది. వీసీ రవీందర్ గుప్తా అక్రమాలకు పాల్పడ్డారని రిజిస్ట్రార్‌ను మారుస్తామని ఈసీ ప్రకటించింది. దీనికి వ్యతిరేకంగా కొత్త రిజిస్ట్రార్‌ను నియమిస్తూ వీసీ నిర్ణయం తీసుకున్నారు. దీంతో యూనివర్సిటీలో పాలన గందరగోళంగా మారింది. ఈసీ సభ్యులకు, వీసీకి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో తాజాగా తెలంగాణ యూనివర్సిటీలో ఏసీబీ దాడులతో మరోసారి కలకలం చెలరేగింది.

# 12 రోజుల్లో ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ మృతి

### మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

### అసలేం జరుగుతుందో తెలియక భయాందోళనలో అభ్యర్థులు

**కరీంనగర్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్?లో శిక్షణ తీసుకుంటున్న మరో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందాడు. 12 రోజుల్లో ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ చనిపోవడం ఇప్పుడు సంచలనంగా మారింది. హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ రావడంతో హైదరాబాద్ కు చెందిన యుగంధర్ 2023 మే 22 నుంచి కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకుంటున్నాడు. మంగళవారం ఉదయం టిఫిన్ చేయడానికి వెళ్లిన సమయంలో యుగంధర్ అస్వస్థతకు గురయ్యాడు. దీంతో వెంటనే అతన్ని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ యుగంధర్ చనిపోయాడు. అయితే ఆస్పత్రికి తీసుకువచ్చిన తర్వాతే యుగంధర్ చనిపోయినట్లుగా పోలీసులు చెబుతున్నారు. యుగంధర్ మృతి పట్ల కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 2023 మే 25న కూడా కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో హైదరాబాద్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ రానాసింగ్ అనే వ్యక్తి శిక్షణ తీసుకుంటూ మృతిచెందాడు. ఇది జరిగిన 12 రోజుల తరువాత మరొక హెడ్ కానిస్టేబుల్ మృతి చెందడంతో ట్రైనింగ్ సెంటర్ లో అసలేం జరుగుతుందో తెలియక కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులు భయాందోళనలకు గురవుతున్నారు.

# జగిత్యాలలో ఈదురు గాలులు ఉరుములతో వర్షం బీభత్సం

### విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగిత్యాల, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** జగిత్యాలలో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం. జగిత్యాల జిల్లాలో మంగళవారం ఈదురు గాలులు భీబత్సం సృష్టించాయి. కోరుట్లలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం వచ్చింది. అకస్మాత్తుగా భారీ గాలులు వీయడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి జిల్లాలోని పలు ప్రాంతాల్లో చెట్లు కూలిపోయాయి. దీంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈదురు గాలులు, వర్షానికి కోరుట్ల -మెట్ పల్లి జాతీయ రహదారిపై భారీ వృక్షం కూలిపోయింది. చెట్టు రోడ్డుకు అడ్డంగా పడడంతో పలు వాహనదారుల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. వేరే దారి లేక ఆ పక్క నుంచే వాహనాలు వెళ్తుండడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలోనూ అకాల వర్షం ఆందోళనలకు గురి చేసింది. ఈదురు గాలులకు రైతు వేదిక పై కప్పు కూడా లేచిపోయి కొంత దూరంలో ఎగిరిపడింది.

# రైలు ప్రమాదంలో విద్యుత్ షాక్‌తోనే 40 మంది మృతి

### పర్యవేక్షించిన రైల్వే అధికారి వెల్లడి

### ప్రమాదం మానవ తప్పిదా.. ఉద్దేశపూర్వకమా అనే కోణంలో ఎంక్వయిరీ

**భువనేశ్వర్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఒడిశా రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య 278 మందికి చేరింది. అయితే వీరిలో కనీసం 40 మంది విద్యుతాఘాతంతోనే ప్రాణాలు కోల్పోయినట్టు సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించిన రైల్వే అధికారి ఒకరు వెల్లడించారు. వీరి మృతదేహాలపై ఎలాంటి గాయాలు కానీ, రక్తస్రావం ఆనవాళ్లు కానీ కనిపించలేదన్నారు. ప్రభుత్వం, రైల్వే పోలీసులు (%+ౘ%) ఇదే విషయాన్ని తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. రైళ్లు ఢీకొన్న సమయంలో లైవ్ ఓవర్‌హెడ్ కేబుల్ తెగి బోగీలపై పడటంతో విద్యుత్ షాక్ తగిలినట్టు రైల్వే పోలీసులు చెబుతున్నారు.

తొలుత కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్సు రైలును ఢీకొట్టడంతో ఎక్స్‌ప్రెస్ బోగీలు పట్టాలు తప్పి, కొన్ని పక్క ట్రాక్‌పైకి వెళ్లి పడ్డాయి. ఆ సమయంలోనే అదే మార్గంలో బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్ రావడం, పట్టాలు తప్పిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ బోగీలను ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. ఓవర్‌హెడ్ లోటెన్షన్ లైన్ విద్యుత్ తీగలు తెగి బోగీలపై పడ్డాయి. దీంతో విద్యుదాఘాతం చోటుచేసుకుందని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు.



**సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు..**

కాగా, ఒడిశా రైలు దుర్ఘటనపై దర్యాప్తును ప్రారంభించిన సీబీఐ మంగళవారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ప్రమాదం మానవ తప్పిదం వల్ల జరిగిందా ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నాలే కారణమా అనే కోణం నుంచి సీబీఐ కూలంకషంగా దర్యాప్తు జరుపనుంది. రైల్వే మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి, ఒడిశా ప్రభుత్వం అనుమతి, డీఓపీటీ నుంచి వచ్చిన తదుపరి ఆదేశాలతో దర్యాప్తు బాధ్యతను సీబీఐ చేపట్టినట్టు ఆ సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపారు. తాజా సమాచారం ప్రకారం, మూడు రైళ్లు ఢీకొన్న ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 278కి చేరుకోగా, 1,200 మంది వరకూ గాయపడ్డారు. 100కు పైగా మృతదేహాలను ఇంకా గుర్తుపట్టాల్సి ఉంది. వీటిని వివిధ ఆసుపత్రులు, మార్చురీలలో ఉంచారు.

# రేషన్ డీలర్లతో సర్కారు చర్చలు సఫలం

### నేటి నుంచి యధావిధిగా రేషన్ పంపిణి

### యధావిధిగా తెరుచుకోనున్న రేషన్ షాపులు



**హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ ప్రజలకు శుభవార్త.. రేషన్ డీలర్లతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫలితంగా నేటి నుంచి అనగా బుధవారం నుంచి రాష్ట్రంలోని రేషన్ షాపులు యధావిధిగా తెరుచుకోనున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గుడ్ న్యూస్. రేషన్ డీలర్లతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫలితంగా రేపటి నుంచి అనగా బుధవారం నుంచి కనీస గౌరవ వేతనంతో పాటు కమిషన్ పెంపు ప్రతిపాధనపై రేషన్ డీలర్లు గత కొద్ది రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని తక్షణమే సమ్మె విరమించి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ పంపిణీ చేపట్టిన రేషన్ డీలర్లుకు సూచించారు. రాష్ట్రంలో 2కోట్ల 83లక్షల రేషన్ కార్డుద ప్రజలతో పాటు రేషన్ డీలర్ల సంక్షేమం కూడా ప్రభుత్వానికి ముఖ్యమేనని కమిషన్ పెంపు ప్రతిపాధనను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ గతంలో ఇచ్చిన హామీ మేరకు రేషన్ డీలర్ల సంక్షేమం విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే గత సమావేశంలో మేజర్ సమస్యలపై స్పష్టత రేషన్ డీలర్ల సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని ఇచ్చిన స్పష్టమైన హామీతో రేషన్ మంత్రితో సచివాలయంలో జరిగిన ఈ చర్చల్లో పౌరసరఫరాల శాఖ కమిషనర్ వి. అనిల్ కుమార్, చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ బాలమాయాదేవి, జాయింట్ కమిషనర్ రేషన్ డీలర్ల జేఏసీ ఛైర్మన్ నాయికోటి రాజు, కన్వీనర్ రవీందర్, కో కన్వీనర్ మల్లిఖార్జున్ గౌడ్, గౌరవాధ్యక్షులు అనంతయ్య, హైదరాబాద్ జిల్లా ప్రెసిడంట్ పుస్తె శ్రీకాంత్ ఇతర రేషన్ డీలర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ఎస్సై గా స్వాతి

### స్వాతి కోరికను తీర్చిన మంత్రి జగదీష్

**హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** క్యాన్సర్ వ్యాధి బాధితురాలు ధరావత్ స్వాతి కలను తెలంగాణ పోలీసులు నెరవేర్చారు. ఒక్కరోజు ఎస్సెగా ఉండాలన్న స్వాతి కోరికను తీర్చారు. ఇటీవల మంత్రి జగదీష్ రెడ్డిని కలిసిన ఆమె తన కల ఎస్సై కావాలని స్పష్టం చేసింది. దానికి స్పందించిన మంత్రి అందుకు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు స్వాతి కలను నేడు పోలీసులు నెరవేర్చారు. కాగా, నియోజకవర్గానికి చెందిన క్యాన్సర్ బాధితురాలు అయిన స్వాతి అనే యువతిని ఆయన ఇటీవలే మంత్రిజగదీష్ రెడ్డి పరామర్శించారు. ఎప్పటినుంచో మంత్రి జగదీష్ రెడ్డిని కలుసుకోవాలని అనుకుంటున్న యువతి కోరికను కుటుంబ సభ్యులు, వైద్యాధికారులు మంత్రి జగదీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి సూర్యాపేటలోని తన క్యాంపు కార్యాలయానికి స్వాతితో పాటు కుటుంబ సభ్యుల్ని ఆహ్వానించారు. అనంతరం వారితో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. స్వాతి తో ముచ్చటించిన మంత్రి మనోధైర్యంతో ఉండాలని.. ధైర్యంగా ఉంటే ఏ రోగాలు మనల్ని ఏం చేయలేవని స్వాతికి సూచించారు. కుటుంబం నేపథ్యాన్ని స్వాతి పరిస్థితిని చూసిన మంత్రిఒక్కసారిగా తల్లడిల్లిపోయారు. పక్షపాతానికి గురైనటువంటిస్వాతి తండ్రి ధరావత్ చింప్లా వైద్య ఖర్చులను కూడా తానే భరించి చికిత్స చేయించేలాగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు పోలీసు అధికారి కావాలని తన జీవిత లక్ష్మమని స్వాతి మంత్రి దృష్టికికి తీసుకెళ్లింది. వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ కోరికను కూడా త్వరలోనే నెరవేరుస్తానని మంత్రి హామీ ఇచ్చారు. దాదాపు గంటపాటు స్వాతితో పాటు ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడిన మంత్రి ఏ సాయం కావాలన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మంత్రి స్పందన చూసిన గిరిజన యువతి కుటుంబ సభ్యులు పట్టరాని సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. తాజాగా స్వాతి ఒక్క రోజు ఎస్సెగా ఉండాలన్న కోరిక తీరడంతో ఆమె సంతోషం వ్యక్తం చేసింది.

# నగరంలో చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

### 9న మృగశిర చేప ప్రసాదంప్రారంభం

### తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):** నగరంలో చేప ప్రసాదం పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మృగశిర 9వ తేదీన వస్తుందని ఆరోజు ఉదయం నుంచే చేప ప్రసాదం ప్రారంభం అవుతుందని తెలిపారు. బత్తిన కుటుంబం 60 సంవత్సరాలుగా చేప ప్రసాదం పంపిణీ చేస్తోందని చేప ప్రసాదానికి తెలంగాణ నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా లక్షలాధిగా వస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హరినాథ్ గౌడ్ కుటుంబం ఈ చేప ప్రసాదాన్ని వేస్తున్నారని అన్నారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, పోలీస్ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు వారి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 స్టాల్ లు ఏర్పాటు చేశామని సీసీ కెమెరాలు, ఫైర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 250 మంది బత్తిని కుటుంబ సభ్యులు, వాలంటీర్‌లు పని చేస్తున్నారన్నారు. 3 సంవత్సరాలుగా కరోనాతో ఈ కార్యక్రమం జరగలేదన్నారు. చేప ప్రసాదంతో పాటు ఇంటికి తీసుకెళ్లాడానికి కార్తీ కౌంటర్లు కూడా పెంచినట్లు చెప్పారు. గోషామహల్ ప్రజలు సహకరించాలని కోరారు. ఆర్టీసీ బస్సులు, మెట్రో సర్వీసులు, నాంపల్లి నుంచి రైల్వే సర్వీసులు అందుబాటులో ఉంటాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.





## ఎంపీటీసీ మల్లెల ధనలక్ష్మి అంతిమయాత్రలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ జగదీష్



ఏటూరునాగారం, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్తో కొండాయి గ్రామానికి చెందిన మల్లెల ధనలక్ష్మి బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ పరమపదించారు. విషయం తెలుసుకున్న ములుగు జడ్పీ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కుసుమ జగదీష్ మల్లెల ధనలక్ష్మి పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాలర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారికి పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యురాలు మల్లెల ధనలక్ష్మి శివయాత్రలో పాల్గొని పాడే మోసి బాదాప్తి హృదయంతో నివాళులర్పించారు. ఈ కార్యంలో ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ తో మండల పార్టీ అధ్యక్షులు గడదాస్ సునీల్ కుమార్ మలుగు జిల్లా కోఆప్షన్ సభ్యురాలు ఎండి.వాలియాభి సలీం సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి ఎంపీపీ అంతటి విజయ నాగరాజు వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, ఎంపిటిసి కుమ్మరి స్వప్న చంద్రబాబు. ములుగు జిల్లా మైనార్టీ సెల్ ఇన్చార్జి ఎండి ఖాజా పాషా, అల్లి శ్రీనివాస్, వావిలాల రాంబాబు సోషల్ మీడియా ఇన్చార్జ్ జాడి బోజారావు కోమెర రమేష్ , ఆతుకుర్ రాంబాబు తదితరులు పాలుగోన్నారు.

## రాష్ట్ర మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

- మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

వెంకటాపూర్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ బుధవారం విచ్చేస్తున్న సందర్భంగా వెంకటాపూర్ మండల కేంద్రంలో మండలంలోని గ్రామ కమిటీల గ్రామ ఇన్చార్జిల సీనియర్ నాయకుల సర్పంచులు ఎంపీటీసీలు చైర్మన్లు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులతో సన్నాహక సమావేశం నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ ఐటి మరియు పురపాలక శాఖ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ములుగు జిల్లా మరియు ప్రపంచ యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించడానికి విచ్చేస్తున్న సందర్భంగ వెంకటాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో తెలంగాణ వాదులు పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు పిఎసిఎస్ చైర్మన్లు సీనియర్ నాయకులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు ఉపసర్పంచ్లు డైరెక్టర్లు యువజన నాయకులు మండల అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పార్టీ కుటుంబ సభ్యులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు చేయూతనందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



వెంకటాపూర్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబానికి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆసరాగా నిలిచారు. వెంకటాపూర్ మండలం నారాయణపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన మడికొండ రమేష్ ఇల్లు విద్యుత్ ఘాతంతో పూర్తిగా కాలిపోయి నేలమట్టమయింది, దీంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలారు. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న తస్లీమా మంగళవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదంలో అన్ని కోల్పోవడం బాధాకరమని, వస్తు రూపకంగా నష్టం జరిగినా మనుషులకు ఎలాంటి హాని జరగకపోవడం మంచిదని, ఇలాంటి సందర్భంలో ధైర్యంగా ఉండాలని తస్లీమా అన్నారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించి సహృధయన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు స్థానికులు ఉన్నారు.

## దశ దిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే సీతక్క

ములుగు, జూన్ 06 (తీన్మార్ న్యూస్):



హన్మకొండలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి సోదరుడు వేం పురుషోత్తం రెడ్డి ఇటీవలే ప్రమాదంలో మరణించగా వారి దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు ఉన్నారు.

# పారిశ్రామిక ప్రగతిలో జనగామ జిల్లా బ్రాండ్ నిలపాలి

- పరిశ్రమల స్థాపనకు జనగామ జిల్లా అనుకూలమైన ప్రదేశం
- జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

జనగామ, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అధ్యక్షతన భ్రమరాంబ గార్డెన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు పారిశ్రామిక ప్రగతి ఉత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత దేశ విదేశాల నుండి పరిశ్రమల స్థాపనకు రాష్ట్రానికి వస్తున్నారని అన్నారు. అటు ఐటి పరిశ్రమకు కేంద్రంగా హైదరాబాద్ ఉందని అన్నారు. ఎక్కడైనా కనీస మౌలిక వసతుల కల్పన అనుమతులు లభిస్తే అక్కడ వ్యాపారం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జనగామ జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన ప్రదేశం అన్నారు. ఇక్కడ నుండి అటు హైదరాబాద్ ఇటు వరంగల్ అతిపెద్ద నగరాలు ఉండడం వలన జనగామకు అనుకూలమైన వసతులు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఏ పరిశ్రమ అయినా అటు చేనేత రంగం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వారు ఉత్పత్తి చేస్తున్న రంగంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఒక బ్రాండ్ ను క్రియేట్ చేయాలని పరిశ్రమ యజమానులకు చేతివృత్తిదారులకు కలెక్టర్ సూచించారు తద్వారా జిల్లా పేరు దేశవ్యాప్తంగా నిలుస్తుందని అన్నారు. జిల్లాలో అన్ని పరిశ్రమలను ప్రోత్సహించడం తోపాటు నూతన పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడం సిద్ధంగా ఉన్నామని అన్నారు. అలాగే జిల్లాలో మల్బరీ ఉత్పత్తికి రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. కొడకండ్లలో మినీ టెక్స్టైల్ పార్కు ప్రారంభ దిశగా అడుగులు వేస్తుందని అప్పుడు జనగామ జిల్లా మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. అంతకుముందు పరిశ్రమల, చేనేత శాఖ పవర్ పాయింట్ ను తిలకించారు ఆ శాఖపై అభివృద్ధి చెందిన అంశాలను సంబంధిత అధికారులు నివేదిక సమర్పించారు. అనంతరం సభా ప్రాంగణంలో చేనేత జౌళి శాఖ, విజయ డైరీ, గ్రైనేట్, పరిశ్రమ ప్రదర్శనలను తిలకించారు మగ్గంపై నూలు పోశారు. నేతన్నకు చేయూత పథకం,చెక్ ల పంపిణి చేసి, నేతలకు బీమా పాలసీ బాండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రమేష్, చేనేత శాఖ ఏడి చౌడేశ్వరి, ఎంపీపీ కళింగరాజు స్థానిక కార్పొరేటర్స్ డి ఏ ఓ వినోద్ కుమార్ సంబంధిత విభాగాల అధికారులు వివిధ పారిశ్రామిక సంఘాల నేతలు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క





ఏటూరునాగారం, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామానికి చెందిన ఎంపీటీసీ మల్లెల ధన లక్ష్మి నిన్న ఫ్రిజ్ డోరు తెరుస్తుండగా షాక్ గురై మరణించగా వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క పూలమాల వేసి నివాళు లర్పించారు. అదే విధంగా కన్నాయి గూడెం మండలంలోని కంతన పెల్లి గ్రామ సర్పంచ్ చింత నర్సక్క ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న మండల అధ్యక్షులు ఎండీ అఫ్సర్ పాషా, చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, జిల్లా నాయకుల గుడ్ల దేవేందర్, దబ్బకట్ల శ్రీను, రమేష్, సాంబ శివ రావు, సమ్మయ్య, దుర్గం బైరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు





కూసుమంచి, జూన్ 06 తీన్మార్ న్యూస్):

కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన అనుచరులు కూసుమంచి మండలం ఆయన సొంత నివాసం వద్ద గోరీలపాడు తండా లో వేడుకల సందడి ప్రారంభమై మండల కేంద్రం వరకు పెద్ద ఎత్తున కోలాటాల వాయిద్యాలతో చేరుకున్నారు. ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ కుటుంబంతో కలిసి స్థానిక శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోరీలపాడు తండాలో ఉదయం నుంచే ఎంపీపీ నివాసం వద్ద సందడి నెలకొన్నది. అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ కేక్ కట్ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. అనంతరం పాలేరు నియోజకవర్గ ప్రజల ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తరలి వచ్చిన అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. గిరిజన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండడం ఇస్తామని, కూసుమంచి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇలాంటి పుట్టినరోజు అందరి మధ్య జరుపుకోవడం నాకు చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఎంపీపీ బోడా మంగీలాల్, జక్కేపల్లి సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి, పెరిక సింగారం ఎంపీటీసీ మోదుగు వీరభద్రం, కల్లూరుగూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ జూకురి గోపాల్ రావు, చాట్ల పరుశురాం, అంబాల శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బానోతు శంకర్, బానోతు శ్రీనివాస్, బానోతు బాలాజీ,భూక్యా రాజకుమార్, జీవన్ లాల్,బానోతు చందా( టీచర్ ) తదితరులు పాల్గొన్నారు.

## "తెలుగుతేజం" సోషల్ మీడియా చానల్ చంద్రబాబుతో ఆవిష్కరణ

పెబ్బేరు, జూన్ 06(తీన్మార్ న్యూస్):




పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎస్.రామన్ గౌడ్ తెలుగు తేజం సోషల్ మీడియా చానల్ ఎన్టీఆర్ భవన్ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యక్రమంలో లోగో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తో ఆవిష్కరణ చేయడం జరిగిందని రామన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ ను చంద్రబాబు అభినందించారు. తెలుగుతేజం చానల్ దినదినం అబివృద్ధి చెందాలని ప్రజలకు ఉపయోగపడే వార్తలు ప్రసారం చేయాలని చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం



జనగామ, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

మంగళవారం జనగామ కలెక్టరేట్లోని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ను జనగామ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అంజద్ అలీ ప్రధాన కార్యదర్శి కొర్నిలియస్, ఇతర కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, డిటిఓ నరసింహారెడ్డి, సిపిఓ ఇస్మాయిల్, డీఎస్ఓ రోజా రాణి, డిడబ్ల్యుఓ జయంతి, ఎక్సైజ్ శాఖ అధికారిని కృష్ణప్రియ, డిఇఓ రాము, ఉపాధి కల్పన అధికారిని ఉమారాణి, జిఎం ఇండస్ట్రీస్ రమేష్ కుమార్, డి ఐ ఈ ఓ శ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, చేనేత శాఖ ఏడి చౌడేశ్వరి, జైపాల్ రెడ్డి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తదితర గెజిటెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్



గోవిందరావుపేట, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

మంగళవారం గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన గోరంట్ల సాంబశివరావుకి (60,000/-) రూపాయలు, తుమ్మ రేష్మశ్రీకి (16,500/) రూపాయలు, రాఘవపట్నం గ్రామానికి చెందిన సదాశివ చారికి (8000/-) రూపాయలు మరియు కంటెం మొగిలికి (60,000/-) రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు మెడికల ఖర్చుల నిమిత్తం రాగా ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, సూడి సత్తిరెడ్డి, జెట్టి సోమయ్య, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పాలడుగు వెంకటకృష్ణ, మద్దాలి నాగమణి, రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, జంపాల చంద్రశేఖర్, కంటెం సూర్యనారాయణ, పొడెం, అజ్మీర సమ్మాలు, చెన్న లక్ష్మణ్, తుమ్మ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మార్కెట్ చైర్మన్ జన్మదిన వేడుకలు



మక్తల్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ పి నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి గజమాల శాలువాతోఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ ఇంటి దగ్గర జరిగిన జన్మదిన వేడుకల్లోమక్తల్ మాగనూరు కృష్ణ నర్వ ఉట్కూరు మండలాల నుంచి అభిమానులుపెద్ద ఎత్తున తరలివచ్చిశాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా పరిషత్ చైర్మన్ వనజ ఆంజనేయులుగౌడ్ రాష్ట్రట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవర మల్లప్ప టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త శ్రీనివాస్ గుప్తా మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కావాలి తాయప్ప బిల్డర్ జుట్ల శంకర్ బండారి ఆనంద్ అశోక్ గౌడ్ చెన్నయగౌడ్ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్ కురువ హనుమంతు వెంకటేష్ గౌడ్ గాయత్రి అనిల్ కుమార్ బాలు మల్లేష్ జుట్ల మారుతి పూజారి కురుమయ్య గుడిగండ్ల నర్సిరెడ్డి తిరుపతయ్య కానాపురం వెంకటయ్య గౌడ్ మారుతి గౌడ్లతోపాటు వివిధ మండలాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు మున్సిపాలిటీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కర్ని పీహెచ్సిని పరిశీలించిన ఎన్సీడీ పీవో

మక్తల్, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

కర్నే పిహెచ్సి ని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి పిఓఎన్సిడి మేడం సందర్శించారు. అన్ని ప్రోగ్రామ్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. మరియు రికార్డులు తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తిరుపతి మరియు డాక్టర్ విరో జ మేడం సూపర్వైజర్ సులోచన ఫార్మసిస్టు రేణుక స్వామి ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ కుమార్ స్టాఫ్ నర్స్ జ్యోతి ఏఎన్ఎం చంద్రకళ మరియు ఆశలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఐ ప్రజాగర్జన సభ పోస్టర్ ఆవిష్కరణ

- జూన్ 4వ తేదీన జరగవలసిన సభ జూన్ 11కు వాయిదా
- కొత్తగూడెంలో జూన్ 11న విజయవంతం చేయండి
- వరంగల్ నుండి ప్రత్యేక రైలు ఏర్పాటు
- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ



శాయంపేట, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పెద్ద కోడెపాక శివారు సర్వేనెంబర్ 633లో గుడిసె వాసుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా శాయంపేట మండలం సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జూన్ 11వ తారీఖున కొత్తగూడెంలో నిర్వహించే ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సభ యొక్క ముఖ్య ఉద్దేశం సింగరేణి ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా కొత్త మైన్స్ కొరకు పోరాటం, అదేవిధంగా సొంత ఇంటి సౌకర్యం, నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని, విభజన హామీల అమలు బయ్యారం ఒక కర్మాగారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, అదేవిధంగా ఖాళీ ఉద్యోగాల భర్తీ, రైతు రుణమాఫీ తోడు భూముల సమస్యలు అర్హులైన వారికే దళిత బంధు మైనార్టీలు బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు వారికి రావాల్సిన నిధుల వాటా కచ్చితంగా వచ్చే విధంగా పోరాటం, కొత్త రేషన్ కార్డులు మరియు అనేక రకాల సమస్యల పైన ప్రజలను చైతన్య పరచడానికి ఈ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాబట్టి ఈ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలంటే ఈ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే ఈ బహిరంగ సభ ద్వారా లక్షలాదిమంది ప్రజలు ఈ సభకు హాజరై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మరియు రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా సభను విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి మండల నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్, ఆరికిళ్ళ దేవయ్య, మారపల్లి క్రాంతి కుమార్, రమాదేవి, మామిడి రాజమణి, మరియు గుడిసె వాసులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలకు నిప్పు.. శంకరంపల్లెకు తప్పిన పెనుముప్పు



కాటారం, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామ సమీపంలోని మంగళవారం మధ్యాహ్నం పొలాల్లో వరి కొయ్యలకు నిప్పు అంటించడంతో ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలోకి మంటలు వ్యాపించాయి. అదృష్టవశాత్తు గాలి దుమారం, గాలులు లేకపోవడంతో పెను ప్రమాదం నుండి గ్రామ ప్రజలు బయటపడ్డారు. పొలంలో అంటించిన నిప్పుతో ప్రమాదవశాత్తు గ్రామంలోకి మంటలు వస్తుండడంతో శంకరంపల్లి గ్రామ ప్రజలంతా ఇళ్లకు మంటలు వ్యాపించకుండా ఉండేందుకు బిందెలు తీసుకొచ్చి నీటిని చల్లుతూ మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రానికి శంకరంపల్లి గ్రామ సర్పంచ్ అంగజాల అశోక్ సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ శంకరపల్లి గ్రామానికి చేరుకొని గ్రామంలో నివాసముండే ఇళ్లకు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. పొలంలో మండుతున్న మంటలను ఫైరింజన్ సిబ్బంది ఆర్పివేశారు.

## బడీడు కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

- మండల విద్యాధికారి జయరాములు



పెబ్బేరు, జూన్ 06(తీన్మార్ న్యూస్):

నాణ్యమైన విద్య అంది స్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని మండల విద్యాధికారి జయరాములు అన్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలం, బునియాదిపురం గ్రామంలో ప్రధానోపాధ్యాయులు ఎండి.మైనుద్దీన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాములు, సీఆర్పీ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ జయరాములు మాట్లాడుతూ బడీడు కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, తెలంగాణ ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తుందని, ఉచితంగా పాఠ్య,నోట్ పుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగశేషు, దామోదర్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎగ్గని నరసింహులు జన్మదిన వేడుకలు



దేవరకద్ర ప్రతినిధి, జూన్ 06(తీన్మార్ న్యూస్) :

భారతీయ జనతా పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జ్ ఎగ్గని నరసింహులు జన్మదిన సందర్భంగా వనపర్తి జిల్లా, మదనాపురం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా జరుపుకున్నారు. తదనంతరం బూత్ పూర్ మండలం, గాజులపేట గ్రామము సమీపంలో గెస్ట్ హౌస్ దగ్గర బర్త్డే వేడుకలకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీర్లా అయిలయ్యకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన షానూర్ బాబా

ఆలేరు, జూన్ 06(తీన్మార్ న్యూస్):

టిపిసీసీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్యకు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్. షానూర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దం ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల కుమార్, కార్యవర్గ సభ్యులు బొల్లెపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష





కూసుమంచి, జూన్ 06 (తీన్మార్ న్యూస్):

కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులతో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ముందస్తుగా పంటలను వేసివిధంగా రైతులను ప్రోత్సాహించమనీ అలాగే నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. బ్యాన్ అయిన విత్తనాలు వేరే వేరే పేర్ల తో వస్తున్నాయి వాటిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాధ్యమైనంత వరకు రైతులకు మేలు చేయాలని, రైతుల పట్ల సానుభూతిగా ఉండాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నది ప్రజలకు సేవ చేయటానికే, ఎవ్వరు చేయవల్సిన పని వాళ్ళు చేయాల్సిదిందేననిబాన్నటు. రైతును రాజును చెయ్యాలని సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- మృతులు రాజపేట మండలం, నమిల గ్రామానికి చెందిన వారిగా గుర్తింపు

రాజాపేట, జూన్ 06(తీన్మార్ న్యూస్):

కారు, టీవీఎస్ వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెంది కారు, టీవీఎస్ వాహనం రెండు దగ్ధమైన సంఘటన తుర్కపల్లి మండలం, వెంకటాపూర్ గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజపేట మండలం, నమిలే గ్రామానికి చెందిన భువనగిరి మైసయ్య, ఎర్ర శంకరయ్య ఇద్దరు టీవీఎస్ వాహనంపై నేమిల గ్రామం నుండి తుర్కపల్లి మండల వెంకటాపూర్ గ్రామానికి వస్తుండగా అదే సమయంలో హైదరాబాదు నుండి యాదగిరిగుట్టకు వెళ్తున్న ఎర్టిగా కారు ఢీకొట్టడంతో భువనగిరి మైసయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన ఎర్ర శంకరయ్యను భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రికి తరలించి వైద్యం అందించే సమయంలో మృతి చెందాడు. కారు, టీవీఎస్ వాహనం ఢీకొట్టడంతో కారు, టీవీఎస్ వాహనం రెండింటికి పూర్తిగా మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ వాహనం మంటలు ఆర్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాఘవేందర్ గౌడ్ తెలిపారు. కాగా మైసయ్య, శంకర్ లు ఘోరి కట్టేందుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని, మైసయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా, శంకర్ కు ఒక కుమారుడు ఉన్నారు. ఢీకొన్న కారు బాలాజీ నగర్ సమీపంలోని గబ్బిలాల పేటకు చెందిన యజమానులుదిగా ప్రాథమిక విచారణలో తేలింది.





## నవరత్నాల పార్కు వాకింగ్ ట్రాక్ పనులు

- పరిశీలిస్తున్న కౌన్సిలర్ పోత్నక్



భువనగిరి టౌన్, జూన్ 06(తీన్మార్ న్యూస్): పట్టణంలో 10వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీ టీటీడీ కల్యాణ మండపం గ్రౌండ్ లో నూతనంగా నిర్మిస్తున్న నవరత్నాలు పార్కును వాకింగ్ ట్రాక్ బుద్ధుని విగ్రహ పనులను స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పార్కు నిర్మాణ పనులను దగ్గరుండి పరిశీలించి, మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న సీనియర్ సిటిజెన్లు రిటైర్డ్ ఉద్యోగస్తులకు మహిళలకు యువకులకు అందుబాటులో ఉండే విధంగా నవరత్నాల పార్కును వాకింగ్ ట్రాక్ ను నిర్మాణం చేపిస్తున్నామని సీనియర్ సిటిజెన్లు బైపాస్ రోడ్డు మీద వాకింగ్ చేయడం వల్ల చాలా ప్రమాదాలకు గురి కావడం జరిగిందని, వార్డు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా పిల్లలకు వయోవృద్ధులకు మహిళలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదకరంగా వాకింగ్ చేసుకోవడం కోసం సిట్టింగ్ బెంచీలు నిర్మాణం చేపిస్తున్న కావున వార్డు ప్రజలు కూడా ఈ నవరత్నాలు పార్కును సద్వినియోగం చేసుకోవాలని చెట్లను పరిరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ, సుజాత్ అలీ కౌసర్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ బీఆర్ఎస్

- పెంచికలపాడు సర్పంచ్ గోవిందు నాయుడు



పెబ్బేరు, జూన్ 06(తీన్మార్ న్యూస్):

60 ఏళ్లుగా జరగని అభివృద్ధి తొమ్మిదేళ్లలో జరిగిందని, అభివృద్ధికి కేరాఫ్ బీఆర్ఎస్ పార్టీ అని పెంచికలపాడు సర్పంచ్ గోవిందు నాయుడు అన్నారు. పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామంలో మంగళవారం ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో గ్రామస్తులు భాగస్వాములు కావాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషితో అభివృద్ధి కార్యక్రమాలపై రాత్రికి జరిగే డాక్యుమెంటరీ సినిమా ప్రతి ఒక్కరూ చూడాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- హిందీ పండితుడు ఎంఎన్.విజయ్ కుమార్



పెబ్బేరు, జూన్ 06(తీన్మార్ న్యూస్):

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, బడిబయటి పిల్లలను బడిలో చేర్పించి భవిష్యత్ తరాలకు బాటలు వేయాలని రంగాపురం జిల్లా పరిషత్ పాఠశాల హిందీ పండితుడు ఎంఎన్ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామంలో ప్రధాన విధుల గుండా తిరుగుతూ విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు చదువులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య,రెండు జతల యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అంది స్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నైపుణ్యం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణాచారి, గోవర్ధన్ రెడ్డి, వరలక్ష్మి, పర్వీన్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఇంజ నరసయ్య 14వ వర్ధంతి

రాజపేట, జూన్ 06(తీన్మార్ న్యూస్):

మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నరసయ్య 14వ వర్ధంతి సందర్భంగా వారి పెద్ద కుమారుడు ఎంఈఎఫ్ రాజాపేట మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ, రాజపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్, తాళ్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కొలనుపాక గౌడ సంఘానికి నోటీసులు జారీ చేసిన ఎక్సైజ్ సీఐ దీపిక

**ఆలేరు, జూన్ 06(తీన్మార్ న్యూస్):**

మండలంలోని కొలనుపాక గ్రామ కల్లుగీత సహకార సంఘం ఎన్నికలకు సంబంధించి పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ సంఘంపరంగా ఎలాంటి స్పందన రాకపోవడంతో మరోసారి చివరిసారిగా ఇచ్చినట్లు ఎక్సైజ్ సీఐ దీపిక తెలిపారు. ఈ నోటీసుకు రాబోయే మూడు రోజులలో సంఘం నుండి లిఖిత పూర్వకంగా సమాధానం తెలుపాలని ఆమె సూచించారు. సంఘం ప్రతినిధులకు చివరి నోటీసులు అందజేసినట్లు తెలిపారు. సంఘం నుండి స్పందించకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంఘం సభ్యత్వం రద్దు అవుతుందని తెలిపారు. ఆమె వెంట ఎక్సైజ్ ఎస్ఐ మల్లేష్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు దూడల భాగయ్య గౌడ్, కుమ్మరిండ్ల అంజయ్య గౌడ్, పెద్ద గౌడ్లు బైరీ పాప రాజా గౌడ్, ఆనందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## బిర్లా ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు మచ్చ రమేష్



**యాదగిరిగుట్ట టౌన్, జూన్ 06(తీన్మార్ న్యూస్):**

టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్లయ జన్మదిన సందర్భంగా సీనియర్ జర్నలిస్టు మచ్చ రమేష్ వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్ట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవ చరిత్రను విద్యార్థులకు అందించాలి

- ఎజె రమేష్, ఎస్ఎఫ్ఐ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు




**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 06(తీన్మార్ న్యూస్):**

జిల్లా కేంద్రంలో స్థానిక సుందరయ్య భవన్ లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులు జూన్ 3న ప్రారంభమయ్యాయి. ఈనెల 7 వరకు జరగనున్నాయి. 4వ రోజు ఎస్ఎఫ్ఐ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్ జాతీయోద్యమ చరిత్ర అనే అంశంపై క్లాస్ భోదించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యార్థులు వాస్తవ జాతీయోద్యమ చరిత్రను ముందుకు తీసుకుపోవాలని, చరిత్రను వక్రీకరించే ఆర్ఎస్ఎస్-బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. విద్యార్థుల పాఠ్యాంశాలలో మార్పులు చేస్తూ, విద్యార్థులను గందరగోళపరిచే అశాస్త్రీయ అంశాలు జోడిస్తున్నారని అన్నారు. భారత జాతీయోద్యమం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి అమరులైన భగత్ సింగ్, అంబేద్కర్, గాంధీ వంటి వారి చరిత్రను తొలగించి, ఆర్ఎస్ఎస్ నాయకులు సావర్కర్, హెగ్గేవార్ ల చరిత్రను విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో సిలబస్ గా చేరుస్తున్నారన్నారు. బిజేపీ అశాస్త్రీయ చర్యలతో ప్రజల్లో మరింత మూఢత్వం నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బుర్ర వీరభద్రం, మిష్రీన్ సుల్తానా, ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, పర్వీన్, శైలజా తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు

**రాజాపేట, జూన్ 06(తీన్మార్ న్యూస్):**

రాజపేట మండల కేంద్రంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి టిపిసిసి ప్రధాన కార్యదర్శి బిర్ల ఫౌండేషన్ చైర్మన్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్న అంటే నేనున్నా అంటూ ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు మన ప్రియతమ నాయకుడు కాబోయే ఎమ్మెల్యే బిర్ల ఐలన్న అంటూ పుట్టినరోజు సందర్భంగా మూడవత్ రాంజీ నాయక్ చౌహాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహం నుండి స్వామి వివేకానంద విగ్రహం వరకు గజమాలతో డప్పు సప్పులతో 300 మందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుదిగే పెంటయ్య గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మంచాల వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు, యాదగిరి, సత్యనారాయణ, బొంతు సుధాకర్, బసవరాజ్, మన్యా నాయక్, బల్లయాదేశ్, ఇంజ నరేష్, కళ్లెం పాండు, శ్రీకాంత్, చందు, సింగిల్ విండో డైరెక్టర్ అంజిరెడ్డి, మహిళా నాయకురాలు సౌందర్య, విజయలక్ష్మి, యన్ఎస్యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, హీరోలాల్ నాయక్, నరసింహ నాయక్, మెడిశెట్టి సురేష్ అన్ని గ్రామాల అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఒడిశా రైలు ప్రమాదం అత్యంత బాధాకరం

- మృతుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో ఆదుకోవాలి
- చనిపోయిన కుటుంబాలకు రూ. 25లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి
- బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి డిమాండ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 06(తీన్మార్ న్యూస్):**



ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం అత్యంత బాధాకరమని ,రైలు ప్రమాదంలో మృతి చెందిన ప్రయాణికుల కుటుంబాలను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని, అలాగే మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల రూపాయలు ఇవ్వాలని, బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పి ) నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోల్ కత్త లోని షాలిమార్ స్టేషన్ నుంచి తమిళనాడులోని చెన్నైకి వెళ్లే కోరమాండల్ ఎక్స్ ప్రెస్ శుక్రవారం ఘోర ప్రమాదానికి గురవడం వందల మంది చనిపోవడం వేలాదిమంది క్షతగాత్రులు కావడం అత్యంత బాధాకరం అని ప్రియదర్శిని మేడి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్రమోడీ వేగం వేగం అంటూ వేగాన్ని పెంచే రైలు తెస్తున్నామంటూ ప్రకటనలు చేస్తున్నాడు. నేడు జరిగిన రైలు ప్రమాదం అత్యంత వేగం వల్ల జరిగిందని తెలుస్తుందని రైళ్ల వేగాన్ని తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హడావిడిగా సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయడం క్షతగాత్రులను ఆస్పత్రి వద్ద పరామర్శించడం చనిపోయిన మృత దేహాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించడం సాధారణంగా మారుతుందే తప్ప ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకోవడంలో లోపం కనబడుతోందని ఆమె అన్నారు. వివిధ రాష్ట్రాలకి చెందిన వందలాదిమందికి పైగా మృతి చెందినట్లు వార్తలు బాధ కలిగిస్తూన్నాయని చనిపోయిన మృతులకు సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రఘాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భవిష్యత్తు లో రైళ్ల ప్రమాదాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ లో రెండు గ్రూపులు.. ఫిర్యాదులు

**అదిలాబాద్, జూన్ 06(తీన్మార్ న్యూస్):**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రెండు అడుగుల ముందుకు?నాలుగు అడుగులు వెనక్కి అన్నట్టుగా ఉంది. నాయకుల మధ్య సమన్వయలేమితో పాటు ఆధిపత్య పోరు పెరిగిపోతోంది. జిల్లాపై పట్టు కోసం నాయకుల మధ్య పోటీ పెరగడంతో పార్టీ బలోపేతం పక్కకు వెళ్ళి పంచాయతీలు తెరమీదికి వస్తున్నాయి. ఇవి ముదిరి డీసీసీ అధ్యక్షుల మార్పు దాకా వెళ్తున్నాయి. ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షుడిని మార్చాలని జిల్లాకు చెందిన ఓ సీనియర్ నాయకుడు రాష్ట్ర ఇన్చార్జ్ థాక్రే కి ఫిర్యాదు కూడా చేశారట. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై పట్టు సాధించే పనిలో ఉన్నారు మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు ఉన్నారు. జిల్లాలోని ఐదారు నియోజకవర్గాల్లో తాను సూచించిన వారికే టికెట్లు ఇవ్వాలని ఆయన పార్టీ నాయకత్వంపై వత్తిడి చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అదే తాజా వివాదానికి కూడా కారణమట. గతంలో కూడా గ్రూపుల పంచాయతీలే ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ని దెబ్బతీశాయి. అదే పునరావృత్తం అవుతున్నట్టు కనపడుతోంది. ప్రేమ్ సాగర్ రావు ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ పై అధినాయకత్వానికి ఫిర్యాదు చేశారట. జిల్లాలో నియోజకవర్గాల ఇన్చార్జిల ఎంపిక విషయంలో ఇద్దరి మధ్య గ్యాప్ వచ్చినట్టు తెలుస్తోంది. అందుకే.. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి థాక్రే ..ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావేద్కి ఆసిఫాబాద్ వివాదాన్ని సెటిల్ చేసే బాధ్యత అప్పగించారు. దీంతో బుధవారం ఆయన జిల్లాలో పర్యటించి మండలాల వారీగా సమీక్షలుచేశారు. ఒకటి రెండు రోజుల్లో నివేదిక ఇస్తారని చెబుతుండగా తర్వాత ఎవరిపై ఎలాంటి చర్యలు ఉంటాయన్న ఉత్కంఠ జిల్లా కాంగ్రెస్ నేతల్లో పెరుగుతోంది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో లంబాడా.. గోండులలో ఎవరికి టికెట్లు ఇవ్వాలనేది ప్రధాన సమస్య. ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్న ఓ వర్గం గోండులకు టికెట్ ఇవ్వాలని భావిస్తోంది. అదిలాబాద్ జిల్లాలో మరో వర్గం లంబాడీలకు ఇవ్వాలని ఒత్తిడి పెంచుతోంది. ఇలా రెండు డిమాండ్ల మధ్య నాయకులలో అంతరం పెరుగుతోందట. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎవరి సీటుకు వాళ్లు ప్రయత్నం చేసుకోవడం కంటే జిల్లాలో ఎక్కువ నియోజకవర్గాల్లో పట్టు సాధించే పనిలో ఉన్నారు నాయకులు . అందుకే చిన్న పంచాయితీలు కూడా పెద్దవి అవుతున్నాయి. అది ముదిరి ఇప్పుడు ఏకంగా డీసీసీ అధ్యక్షుడిని మార్చమనేదాకా వచ్చింది. ఈ విషయంలో అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## జలాంతర్గామి విధ్వంసక క్షిపణి పరీక్షలు విజయవంతం

- చెప్పుకోదగ్గ మైలురాయిని దాటిన భారత నావికా దళం

**న్యూఢిల్లీ, జూన్ 06(తీన్మార్ న్యూస్):**

భారత నావికా దళం మంగళవారం చెప్పుకోదగ్గ మైలురాయి ని దాటింది. మన దేశంలోనే తయారైన హెవీ వెయిట్ టార్పెడో (జలాంతర్గామి విధ్వంసక క్షిపణి) పరీక్షలు విజయవంతమ య్యాం యి. సముద్రంలోపలి ప్రాంతంలో ఉన్న లక్ష్యాన్ని ఈ టార్పెడో విజయవంతంగా ధ్వంసం చేసింది. స్వయం సమృద్ధ భారత్ లక్ష్య సాధనలో ఇది గొప్ప ముందడుగు అని నావికా దళం వెల్లడించిం ది. భారత నావికా దళం మంగళవారం ఇచ్చిన ట్వీట్లో, మన దేశంలో అభివృద్ధిపరచిన హెవీవెయిట్ టార్పెడో సముద్ర గర్భంలోని లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించినట్లు తెలిపింది. సముద్ర గర్భంలోని లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించే ఆయుధం కోసం జరుగుతున్న అన్వేషణలో భారత నావికా దళం, డీఆర్డీవో (రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ)లకు ఇది చెప్పుకోదగ్గ మైలురాయి అని పేర్కొంది. భారత నావికా దళం ఇచ్చిన ఈ ట్వీట్లో ఎనిమిది సెకండ్ల వీడియో క్లిప్ కూడా ఉంది. పొడవైన రంగురంగుల వస్తువు సముద్ర ఉపరితలంపై ఉన్నట్లు ఈ వీడియోలో కనిపించింది. ఆ వస్తువు అకస్మాత్తుగా పేలిపోవడం కనిపించింది. ఇదిలావుండగా, భారత నావికా దళం మే 31న మరో రికార్డు సృష్టించింది. మన దేశంలోనే డిజైన్ చేసి, నిర్మించిన విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్పైకి ఎంహెచ్60ఆర్ హెలికాప్టర్ దిగింది. దీనివల్ల జలాంతర్గాముల నిరోధక యుద్ధంలో నావికా దళం మరింత బలోపేతమైంది. ఎంహెచ్-60 అనేది అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేయగలిగే హెలికాప్టర్. ఇది మల్టీ రోల్ హెలికాప్టర్.

## ఘనంగా వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు





**తుర్కపల్లి, జూన్ 06(తీన్మార్ న్యూస్):**

మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామ చంద్రా రెడ్డి, బోరెడ్డి అయోధ్య రెడ్డి, కుడుదుల నగేష్, బంద్రు శోబారాణి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుంభం అనీల్ కుమార్ రెడ్డి, నీలం పద్మ వెంకట స్వామి లు కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తిప్పారం బాను ప్రకాష్, మైలారం స్వామి, నరేందర్ రెడ్డి తుర్కపల్లి మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు తలారి అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డమీది యాదగిరి, మడిగే వెంకట స్వామి, కోట సురేష్, బండారి శ్రీనివాస్, బూక్య రమేష్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నల్ల బాలకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ దగడ్ రమేష్, తదితులున్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో ప్రత్యేక పూజలు

- పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

**భువనగిరి టౌన్, జూన్ 06(తీన్మార్ న్యూస్):**

పట్టణ బహార్ పేట్ వంజరివాడ పోచమ్మ గుడి పునర్నిర్మాణం సందర్భంగా ఈరోజు పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, మాట్లాడుతూ పట్టణంలోని మొట్టమొదటిగా వెలిసిన పోచమ్మ తల్లి అమ్మవారు బహార్ పేటలోనిది ఆలయం గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించబడిన ఆలయం కాబట్టి ఆలయాన్ని పున్నమిర్మాణం చేయాలని పూనుకొని కుల మతాలకు అతీతంగా అందరూ ఏకధాటిమీద ఆలయ పునర్నిర్మాణం తీసుకొని అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపన చేసుకోవడం జరిగింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బహార్ పేట్, ఇందిరానగర్, ఎల్బీనగర్, రాంనగర్, హౌసింగ్ బోర్డ్, శంకరయ్య హొటల్, చావుస్ గల్లి, గల ప్రాంతాల ప్రజలందరూ అమ్మవారి పూజలో పాల్గొని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బెండ శ్రీకాంత్, కాలియా నాగరాజు, మాయ శ్రీధర్, కరిపే రఘువీర్, ఆముద గణేష్, కిషోర్, శివ, రాజు గడ్డం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఏపీలో విద్యుత్ చార్జీల బాదుడు

విజయవాడ, జూన్ 06(తీన్మార్ న్యూస్):

ఏపీలో వినియోగదారులపై మళ్లీ విద్యుత్ ఛార్జీల భారం పడింది. కొత్త నిబంధనలతో యూనిట్‌పై 40పైసల చొప్పున వసూలు చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో సామాన్యులకు కరెంటు వినియోగం షాక్ కొడుతోంది. విద్యుత్ రంగ సంస్కరణలతో విద్యుత్ వినియోగం భారం నానాటికి పెరిగిపోతోంది. ఇప్పటికే ట్రూ అప్ ఛార్జీల పేరుతో నష్టాలను జనం నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న విద్యుత్ పంపిణీ సంస్థలు తాజాగా మరో గుట్టు చప్పుడు కాకుండా జనంపై మరో భారాన్ని మోపాయి.దాదాపు 15 నెలల కాలంలోనే రకరకాల పేర్లతో మూడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం నాల్గవ సారి కూడా కొత్త భారం మోపింది. కేంద్ర ప్రభుత్వం తాజా ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా ట్రూఅప్ విధానాన్ని మే నుంచి అమల్లోకి తీసుకొచ్చింది.విద్యుత్ నియంత్రణ మండలి అనుమతి లేకుండానే డిస్కమ్‌లు నేరుగా వినియోగదారులపై భారాలు మోపొచ్చని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపడంతో ఛార్జీల వసూళ్లు మొదలయ్యాయి. ఇందులో భాగంగానే ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో యూనిట్‌కు 40 పైసలు చొప్పున కొత్త భారాన్ని వినియోగదారులపై డిస్కమ్‌లు వసూలు చేస్తున్నాయి. కొత్తగా కలిసిన ఛార్జీలతో మే నెలలో వినియోగదారులకు అధిక బిల్లులు వచ్చాయి. ఇప్పటికే విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రజలపై రెండుసార్లు రూ.5,983 కోట్ల భారం మోపాయి. ట్రూ అప్ పేరుతో రూ.2,900 కోట్లను 2022 ఆగస్టు నుంచి వసూలు చేస్తున్నారు. ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి రూ.3,083 కోట్లను వసూలు చేస్తున్నారు.ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన ఇంధన సర్దుబాటు ఛార్జీలతో నెలకు రూ.280 కోట్లు, ఏడాదికి సుమారు రూ.3 వేలకోట్ల భారం ప్రజలపై పడనుంది. దీంతో వినియోగదారుడు నెలనెల వాడిన విద్యుత్‌తో పాటు ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ఛార్జీలకు 15 శాతం అదనంగా చెల్లించాల్సి వస్తోంది.ఓ వినియోగదారుడు నెలకు 489 యూనిట్ల విద్యుత్ వాడితే ఎలక్ట్రిసిటీ స్లాబుల ప్రకారం వినియోగదారునికి బిల్లు రూ.3416 అవుతుంది. దీనికి ఫిక్స్‌డ్, కస్టమర్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, సర్‌ఛార్జీలు కలిపితే రూ.3575 అవుతుంది. ఈ బిల్లుకు ట్రూఅప్ రూ.55.70, పాత ఇంధన సర్దుబాటు ఛార్జీలు రూ.79.20, కొత్త ఇంధన సర్దుబాటు ఛార్జీలు రూ.213.60 కలుపుకుని రూ.3924 బిల్లు వచ్చింది.రాష్ట్రంలో 1.90 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. మే నెలలో రాష్ట్రంలో సుమారు 7 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. మే నెలలో వాడిన విద్యుత్‌కుఅదనంగా యూనిట్‌కు40 పైసలు చొప్పున డిస్కమ్‌లు వసూలు చేయడంతో సుమారు రూ.280 కోట్ల భారం పడనుంది. ఇప్పటికే 100 యూనిట్లకు ఎపిఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు రూ.43, ఇపిడిసిఎల్ వినియోగదారులు రూ.26, సిపిడిసిఎల్ వినియోగదారులు రూ.42 చొప్పున చెల్లిస్తున్నారు.ఇప్పుడు కొత్త ఛార్జీలతో ఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు 100 యూనిట్లకురూ.83, ఇపిడిసిఎల్ పరిధిలో వినియోగదారులు రూ.66, సిపిడిసిఎల్ వినియోగదారులు రూ.82 చొప్పున చెల్లించాలి. ఈ ఛార్జీలు మొదటి త్రైమాసికం వరకు మాత్రమే. ఆ తర్వాత మళ్లీ మారిపోతాయి. మూడు, నాల్గవ త్రైమాసికాల్లో ఇవి మారతాయి. రెండో త్రైమాసికంలో ఎస్‌పిడిసిఎల్ వినియోగదారులు రూ.126, ఇపిడిసిఎల్ రూ.110, సిపిడిసిఎల్ రూ.125 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. నెలనెలా ట్రూఅప్ విధానంతో ఏడాది చివరిలో కూడా మరోసారి డిస్కమ్‌లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి మరోసారి ప్రతిపాదనలు పంపే అవకాశం ఉంది.

## ప్రకాశంలో పొలిటికల్ హీట్

ఒంగోలు, జూన్ 06(తీన్మార్ న్యూస్):

చిరిగిన చొక్కాతో నడిచిన ఉన్న ఈయన కొండపి టీడీపీ ఎమ్మెల్యే డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి. ఇక ప్లాస్టిక్ చెంబులు చేతబట్టి.. నోట్లో వేప పుల్లలు పెట్టుకుని ర్యాలీ చేస్తూ.. చెట్ల మధ్య కనిపిస్తున్న వీళ్లంతా వైసీపీ నేతలు.. కార్యకర్తలు. వీరిలో కొండపి వైసీపీ ఇంఛార్జ్ వరికూటి అశోక్‌బాబు కూడా ఉన్నారు. ఈ పోటాపోటీ నిరసనలతో కొండపి నియోజకవర్గ రాజకీయం వేడెక్కింది. నాలుగేళ్లుగా రాజకీయ స్తబ్ధత ఉన్న కొండపిలో ఎన్నికల వేడో ఏమో.. పాత అంశాలు కొత్తగా సెగ పుట్టిస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే స్వామి.. మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడ్డారన్నది వైసీపీ ఇంఛార్జ్ అశోక్‌బాబు ఆరోపణ. నాయుడుపాలెంలోని ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడికి ఆయన టంగుటూరు నుంచి బయలుదేరడంతో పోలీసులు అశోక్‌బాబును హౌస్ అరెస్ట్ చేశారు. కానీ.. ఆయన పోలీసుల కళ్లుగప్పి.. అనుచరులను పోగేసి ఇలా చెంబులతో ర్యాలీ తీశారు.. ఆద్యంతం డ్రామా పండించారు.వైసీపీ నిరసన గురించి తెలుసుకున్న టీడీపీ ఎమ్మెల్యే స్వామి కయ్యమన్నారు. టీడీపీ కేడర్‌తో కలిసి టంగుటూరులోని వైసీపీ ఆఫీసు ముట్టడికి బయలుదేరారు. మధ్యలోనే ఆపేందుకు పోలీసులు ప్రయత్నించడంతో.. పార్టీతో కేడర్ ప్రతిఘటించింది. తోపులాట జరిగింది. ఈ పెనుగులాటలో ఎమ్మెల్యే చొక్కా చిరిగిపోయింది. గొడవ జరుగుతుండగానే మరో రూట్‌లో టంగుటూరువైపు పరుగులు పెట్టారు స్వామి. వెంబడించిన పోలీసులు మధ్యలోనే అడ్డుకోవడంతో ఎమ్మెల్యే రోడ్డుపైనే బైఠాయించారు.టీడీపీ ఎమ్మెల్యే స్వామితోపాటు వైసీపీ ఇంఛార్జ్ అశోక్‌బాబును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖాకీలను అడ్డుకునేందుకు వైసీపీ కేడర్ ప్రయత్నించడంతో కాసేపు ఉద్రిక్తతకు దారితీసింది. మొత్తానికి వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రెండు పార్టీలు వేస్తున్న ఎత్తుగడలు ఆసక్తిగా మారుతున్నాయి. కొండపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి అరెస్టుపై చంద్రబాబు నాయుడు స్పందించారు. వైసీపీ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానంటూ ట్వీట్ చేశారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు మృతి

- మృతులు నంద్యాల జిల్లా వాసులు

బెంగళూరు, జూన్ 06(తీన్మార్ న్యూస్):

కర్ణాటక రాష్ట్రం యదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తుఫాన్ వాహనం ప్రమాదానికి గురయింది. మంగళవారం తెల్లవారుజామున ఘటన జరిగింది. ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా పదమూడు మందికి గాయాలయ్యాయి. గుల్బర్గాలోని దర్గాకు దైవదర్శనం కోసం వెళుతుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను గుల్బర్గా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు, వెలుగోడు ప్రాంతాలకు చెందిన మునీర్ (40), నయామత్ (40), రమీజా బేగం (50),ముద్దత్ షీర్ (12), సుమ్మి (13)లు గా గుర్తించారు.

# మరిన్ని పథకాలతో జగన్

విజయవాడ, జూన్ 06(తీన్మార్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు ఇంకా ఏడాది ఉన్నాయి. అయినా సరే రాజకీయ పార్టీలు ఇప్పటికే వేడి పుట్టిస్తున్నాయి. బహిరంగ సభలు, రోడ్ షోలతో పాటు మ్యానిఫేస్టోలను కూడా విడుదల చేస్తున్నాయి. టీడీపీ ఇప్పటికే తొలి విడత మ్యానిఫేస్టోను విడుదల చేసింది. మూడు ప్రధాన వర్గాలను టార్గెట్ చేస్తూ మ్యానిఫేస్టోను చంద్రబాబు విడుదల చేశారు. మలి విడత మరో మ్యానిఫేస్టోను అక్టోబరులో విడుదల చేస్తామని చెప్పారు. అందులోనూ ఉచిత హామీలు ఎక్కువగానే కన్పిస్తాయన్నది వాస్తవం. అయితే అధికార వైసీపీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి వెళుతుంది. జగన్ కూడా త్వంలోనే నియోజకవర్గాల పర్యటనను ప్రారంభించనున్నారు. అన్ని హంగులతో.... అయితే వైసీపీ కూడా తన మ్యానిఫేస్టోను ఈసారి అన్ని హంగులతో విడుదల చేయడానికి సిద్ధమవుతుంది. ఉచితాలతో పాటు అభివృద్ధిపైన కూడా ఈసారి పకడ్బందీగా మ్యానిఫేస్టోను విడుదల చేయడానికి సిద్ధం చేయాలని వైసీపీ అధినేత జగన్ ఆదేశాలు జారీ చేశారట. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక బృందం ఇదే పనిలో ఉందని చెబుతున్నారు. ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్న సామాజిక వర్గాలపై ఈసారి కూడా వరాల జల్లును కురిపించనున్నారు. ప్రస్తుతం తాము అమలు చేస్తున్న పథకాల మొత్తాన్ని కొంత పెంచడంతో పాటు కొత్త పథకాలను కూడా సిద్ధం చేస్తున్నారు. ఇందులో రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలతో పాటు యువత లబ్ది పొందేలా కొన్ని న్యూ స్కీమ్‌లను ఆ బృందం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. జగన్ జిల్లాల పర్యటనలో మ్యానిఫేస్టో అని కాకుండా వరసగా ఒక్కొక్క పథకాన్ని బయటకు చెప్పే అవకాశముందని తెలిసింది. మూడు రాజధానులలోనూ తాను చేయబోయే అభివృద్ధిని కూడా మ్యానిఫేస్టోలో వివరించనున్నారు. మరిన్ని సంక్షేమ పథకాలను.... జగన్ ఇప్పటికే తను గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వెళుతున్నారు. గత ఎన్నికల్లో తాము ఇచ్చిన మ్యానిఫేస్టోలో 98 శాతం పూర్తి చేశామని ఇప్పటికే వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇక సంక్షేమ పథకాలయితే చెప్పిన తేదీకి లబ్దిదారుల ఖాతాల్లో జమ అయ్యేలా జగన్ బటన్ నొక్కుతున్నారు. ఫలితంగా జగన్ పట్ల లబ్దిదారుల్లో ఒక నమ్మకం ఏర్పడింది. ఈసారి మ్యానిఫేస్టోలో మరింత జనరంజకంగా పెట్టి ఆ నమ్మకాన్ని పెట్టుబడిగా మార్చుకునే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అందుకోసమే జగన్ ఈ నాలుగేళ్ల పాటు పథకాల విషయంలో ఎలాంటి జాప్యం చేయలేదు. చెప్పింది చెప్పినట్లుగానే చేశారు. అదే ఇప్పుడు ఆయనకు ప్లస్ అయ్యే అవకాశాలున్నాయి చంద్రబాబును నమ్మవద్దంటూ ఇప్పటికే స్లోగన్‌తో వైసీపీ ప్రజల వద్దకు వెళుతుంది. గత ఎన్నికల మ్యానిఫేస్టోను అమలు పర్చకుండా చంద్రబాబు ఏ ఏ వర్గాలకు దూరం అయ్యారో... వారిని ఫ్యాన్ గుర్తు నుంచి మరలకుండా జగన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసమే మ్యానిఫేస్టోను టీడీపీకి మించి రూపొందించాలన్న లక్ష్యంతో జగన్ ఉన్నారు. ఈసారి అదనంగా మరికొన్ని సంక్షేమ పథకాలు మ్యానిఫేస్టోలో కన్పించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జగన్ ఇప్పటికే తన మనసులో ఉన్న కొన్ని ఆలోచనలను మ్యానిఫేస్టో రూపొందిస్తున్న బృందానికి చెప్పినట్లు తెలిసింది. ఆయన ఆలోచనలను అనుసరించే కొత్త మ్యానిఫేస్టో రూపుదిద్దుకుంటోంది. ప్రజలకు కనెక్ట్ అయ్యేలా పలు పథకాలను జగన్ అండ్ టీం రెడీ చేస్తున్నారు. త్వరలోనే కొత్త స్కీమ్‌లతో జగన్ జనం ముందుకు వచ్చేందుకు సిద్ధమయిపోయారు

# హైదరాబాద్ ఐటీవీ 7లక్షల మందికి ఉపాధి

హైదరాబాద్, జూన్ 06(తీన్మార్ న్యూస్):

హైదరాబాద్ కేంద్రంగా 2013-14లో ఐటీ ఉత్పత్తులు రూ.56 వేలు కోట్లుగా ఉంటే, అది నేడు రూ.1.83 లక్షల కోట్లకు చేరిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరం ఐటీ రంగంలో దూసుకుపోతోందని చెప్పారు. హైటెక్ సిటీలోని టీ హబ్‌లో మంత్రి కేటీఆర్ 9వ వార్షిక ఐటీ నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. ఐటీ రంగంలో బెంగళూరుతో పోటీ పడేలా హైదరాబాద్‌ను నిలబెట్టామని చెప్పారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఐటీ సెక్టార్‌లో 3.20 లక్షల ఉద్యోగాలు ఉంటే.. ఇప్పుడు 7 లక్షలకు పైచిలుకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి వచ్చామని చెప్పారు. ఐటీ రంగం దూసుకెళ్లేందుకు తమ టీమ్ బాగా పని చేస్తోందని కేటీఆర్ ప్రశంసించారు. ఐటీ రంగంలో కేంద్రం నుంచి సహకారం ఏమీ లేదని విమర్శించారు. మాట సాయం తప్ప కేంద్రం ఎలాంటి అండదండలు అందించలేదని అన్నారు. యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన ఐటీఐఆర్‌ను కూడా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. అయినా నిలదొక్కుకుని ఐటీ రంగాన్ని అగ్రభాగాన నిలబెట్టామని కేటీఆర్ తెలిపారునల్లగొండ, సిద్దిపేట, సిరిసిల్ల, వరంగల్, మహబూబ్‌నగర్ లాంటి పట్టణాలకు కొత్త ఐటీ సంస్థలు వస్తున్నాయని కేటీఆర్ చెప్పారు. "వరంగల్‌కు టెక్ మహీంద్రా, జెన్ ప్యాక్ లాంటి సంస్థలు వస్తున్నాయి. మహబూబ్‌నగర్‌లోనూ కొన్ని సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. నల్లగొండ వంటి టైర్ 2 పట్టణాలకు పరిశ్రమలు వస్తున్నాయి. ఫాక్స్‌కాన్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. త్వరలోనే ఈ మొబిలిటీ వీక్ నిర్వహించబోతున్నాం. టీ వర్క్స్ సంస్థకు ఇటీవలే కేంద్రం అవార్డు ఇచ్చింది. టీ వర్క్స్ స్ఫూర్తితో మహారాష్ట్ర ఎం వర్క్స్ ఏర్పాటు చేయబోతుంది అని కేటీఆర్ తెలిపారు.హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు జర్మనీ కంపెనీ బాష్ ముందుకొచ్చిందని కేటీఆర్ చెప్పారు. "మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ హైదరాబాద్‌కు వస్తోంది. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ సెంటర్ ఈ ఏడాది వస్తుంది. మరో రెండేళ్లలో డజోన్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ వస్తోంది. అమెరికాకు చెందిన వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ హైదరాబాద్‌లో డెవలప్ సెంటర్ నిర్మిస్తోంది. అమెరికాకు చెందిన జాప్‌కామ్ సెంటర్ కూడా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. టెక్నిప్ ఎఫ్‌ఎంసీ కంపెనీ సెంటర్ కూడా వస్తోంది" అని కేటీఆర్ అన్నారు. "ఈ మధ్య అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్‌లో అనేక మంది పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యాను. బెల్లంపల్లిలో పెట్టుబడులు పెట్టేందుకు రెండు వాషింగ్టన్ కు చెందిన కంపెనీలు ఆసక్తి చూపాయి. అనేక అమెరికా కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్నాయి. అమెరికాకు చెందిన క్వాల్‌కామ్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. గూగుల్ కూడా హైదరాబాద్‌లో అతిపెద్ద కేంద్రం నిర్మిస్తోంది. భారత్ కంపెనీ ఎల్‌టీఐ మైండ్ ట్రీ కంపెనీ వరంగల్‌లో పెట్టుబడులు పెడుతోంది. గ్రిడ్ డైనమిక్స్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతోంది. సైబర్ నేరాలు అరికట్టేందుకు సైబర్ క్రైమ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తెస్తున్నాం" అని కేటీఆర్ ప్రసంగించారు.

# గులాబీ ఫస్ట్ లిస్ట్ రెడీ..?

హైదరాబాద్, జూన్ 06(తీన్మార్ న్యూస్):

ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపే పార్టీలోని పరిస్థితులు అన్నీ సెట్ అయిపోవాలని గులాబీ బాస్ భావిస్తున్నారు. ఇప్పటికే టికెట్ల విషయంలో కసరత్తు మొదలుపెట్టిన ఆయన.. దశాబ్ది ఉత్సవాల అనంతరం సుమారు 70 మంది అభ్యర్థులతో మొదటి జాబితాను ప్రకటించనున్నట్టు సమాచారం. ఇప్పటికే చేయించిన పలు సర్వేల ఆధారంగా లిస్టు రెడీ చేసినట్టు తెలుస్తున్నది. ఇక త్వరలోనే వాటిని ఫైనల్ చేసి అనౌన్స్ చేస్తారని తెలిసింది.ఎన్నికల షెడ్యూలు వచ్చేలోపే అభ్యర్థులను ప్రకటించి ప్రచారానికి తెరలేపాలనే యోచనలో కేసీఆర్ ఉన్నట్టు టాక్. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అసెంబ్లీ రద్దు, అభ్యర్థుల ప్రకటన ఒకే రోజు జరిగింది. ఈసారి కూడా అదే వ్యూహంతోనే పార్టీ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించనున్నట్టు తెలుస్తున్నది. సెప్టెంబరులో ఈసీ ఎన్నికల షెడ్యూలును ప్రకటించే చాన్స్ ఉంది. అంతలోపే అభ్యర్థుల ఎంపిక ఫైనల్ కావాలనే నిర్ణయానికి గులాబీ బాస్ వచ్చినట్టు ప్రగతి భవన్ వర్గాల సమాచారం.దశాబ్ది వేడుకలు ముగిసిన తర్వాత ఎమ్మెల్యేలతో ముఖాముఖి భేటీలు నిర్వహించి.. ఎవరికి టికెట్ వస్తుంది? ఎవరిని పక్కన పెడుతున్నాం అనే విషయంలో క్లారిటీ ఇవ్వనున్నట్టు సమాచారం. నిజానికి ఆరునెలల ముందుగానే టికెట్లు ప్రకటిస్తానని గతంలోనే కేసీఆర్ పలు సార్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగానే కసరత్తును ఆయన తీవ్రం చేశారు.వీలైనంత త్వరగా అభ్యర్థులను ప్రకటిస్తే టికెట్ దక్కని వారని బుజ్జగించేందుకు టైం ఉంటుందని భావిస్తున్నారు. చివరి నిమిషంలో టికెట్లు ప్రకటిస్తే, టికెట్ రాని సిట్టింగ్‌లు, టికెట్ ఆశించి భంగపడ్డ లీడర్లతో ఎలక్షన్ టైమ్‌లో పార్టీకి నష్టం చేకూరుతుందని ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.అభ్యర్థులను ముందే ప్రకటిస్తే టికెట్ రాని వారిని బుజ్జగించవచ్చని, నచ్చని వారు ఇతర పార్టీలోకి వెళ్లినా ఫర్వాలేదనే నిర్ణయానికి గులాబీ బాస్ వచ్చినట్టు తెలుస్తున్నది. ఓ వైపు ప్రతిపక్ష పార్టీలతో ఫైటింగ్, మరోవైపు అసమ్మతి లీడర్లతో పేచీలు ఇబ్బందుల పాలు కావొద్దనే అభిప్రాయంతో సీఎం ఉన్నారని ప్రగతిభవన్‌కు సన్నిహితంగా ఉన్న ఓ లీడర్ కామెంట్ చేశారు.వివాదాలు లేని సెగ్మెంట్లలో ముందుగా అభ్యర్థులను ప్రకటించాలని సీఎం భావిస్తున్నారు. సిట్టింగులను పక్కన పెట్టే అవకాశం ఉన్న చోట్ల కొత్త అభ్యర్థులను ప్రకటించేందుకు మరికొంత సమయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. రెండో దఫాలో కొత్త అభ్యర్థులను ప్రకటిస్తారని ప్రచారం జరుగుతున్నది. శ్రావణ మాసంలో ఇదంతా పూర్తయ్యే చాన్స్ ఉన్నట్టు తెలుస్తున్నది.

# మహిళ నగ్న శరీరంపై బొమ్మలు వేయడాన్ని అశ్లీలంగా భావించరాదు

- రెహానా ఫాతిమాపై పోక్సో కేసును కొట్టివేసిన కేరళ హై కోర్టు

కొచ్చి , జూన్ 06(తీన్మార్ న్యూస్):

మహిళా హక్కుల కార్యకర్త రెహానా ఫాతిమాపై నమోదు అయిన పోక్సో కేసును కేరళ హై కోర్టు కొట్టిపారేసింది. మహిళ నగ్న శరీరంపై బొమ్మలు వేయడాన్ని అన్ని సందర్భాల్లో అశ్లీలంగా, లైంగికమైందిగా భావించరాదు అని కోర్టు తెలిపింది. తమ శరీరంపై మహిళలకు ఉన్న స్వేచ్ఛా హక్కును విభేదించలేమని కోర్టు తెలిపింది. పోక్సోతో పాటు జువెనైల్ జస్టిస్, ఐటీ చట్టాల కింద ఫాతిమాపై గతంలో ఓ కేసు నమోదు అయ్యింది. అర్ధనగ్నంగా ఉన్న ఆమె తన పిల్లలతో శరీరంపై పేయింటింగ్ వేయించుకున్నది. అయితే ఆ ఘటనకు చెందిన వీడియో వైరల్ అయ్యింది. దానిపై నమోదు అయిన కేసులో కేరళ కోర్టు తీర్పునిచ్చింది.ఈ కేసులో జస్టిస్ కౌసర్ ఎడప్పగత్ తీర్పుని ఇస్తూ .. 33 ఏళ్ల సామాజిక కార్యకర్త ఫాతిమా తన లైంగిక తృప్తిని తీర్చుకునేందుకు తన పిల్లలను వాడుకున్నట్లు నిర్ధారించలేమని అన్నారు. తన శరీరాన్ని కేవలం కాన్వాస్ తరహాలో వాడుకునేందుకు తన పిల్లలకు అవకాశం ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. తన శరీరాన్ని తనకు నచ్చినట్టు వాడుకునే స్వేచ్ఛ మహిళకు ఉందని, అది ప్రాథమిక సమానత్వ హక్కు అవుతుందని, తన ప్రైవసీకి సంబంధించిన అంశమని కోర్టు చెప్పింది. శరీర స్వేచ్ఛ అనేక రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కిందకు వస్తుందని కోర్టు తెలిపింది.పేయింటింగ్ కోసం తన శరీర పైభాగాన్ని ఫాతిమా తన వీడియోలో చూపించిందని, ఇది అశ్లీలం అవుతుందని ఈ కేసులో ప్రాసిక్యూషన్ వాదించింది. ఆ వాదనను జడ్జి కొట్టేశారు. నగ్నత్వం, అశ్లీలం ఎప్పుడూ ఒక్కటి కాదు అని, నగ్నత్వాన్ని అశ్లీలంగా భావించడం సరికాదు అని అన్నారు. దాన్ని అసభ్యంగా, అనైతికంగా చూడరాదు అని కోర్టు తెలిపింది. ఒకప్పుడు కేరళకు చెందిన దిగువ జాతి స్త్రీలు తమ యదలపై వస్త్రాన్ని కప్పుకునేందుకు పోరాటం చేయాల్సి వచ్చిందని, ఎన్నో ఆలయాల్లో సెమీ న్యూడ్ విగ్రహాలను మనం చూడవచ్చు అని, అలాంటి ప్రదేశాలను మనం పవిత్రమైనవిగా భావిస్తున్నామని కోర్టు తెలిపింది.

## అనకాపల్లిలో బీర్లే..బీర్లు

విశాఖపట్టణం, జూన్ 06(తీన్మార్ న్యూస్):

ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే.. చుట్టకి నిప్పు కావలన్నాడట ఇంకొకడు.. ఈ సామెత మన దగ్గర ఫుల్ ఫేమస్.. అలాంటి ఘటనే తాజాగా ఏపీలో చోటుచేసుకుంది. ఒకరేమో కష్టాల్లో ఉంటే.. మందు బాబులు మాత్రం ఖుషి ఖుషీగా ఛీర్స్ చెప్పుకున్నారు.. అనకాపల్లి జిల్లాలో బీరు వ్యాన్ బోల్తా మందుబాబులకు కలిసి వచ్చింది. కసింకోట మండలం పరవాడపాలెం హైవేపై బీరు లోడుతో వెళ్తున్న వ్యాన్ బోల్తా పడింది. దీంతో.. వ్యాన్ లో ఉన్న బీరు బాటిళ్లు భారీగా పగిలిపోయాయి. వందలాది లీటర్ల బీరు.. రోడ్డు పాలైంది. విషయం తెలుసుకున్న అటువైపుగా వెళ్తున్నా వాహనదారులు, సమీప గ్రామస్తులు అక్కడకు పరుగులు పెట్టారు.పాపం బోల్తా పడిన వ్యాన్‌తో ఆ డ్రైవర్ తల పట్టుకుంటే.. వీళ్లంతా సందట్లో సడేమియా అన్నట్టు పగలకుండా ఉన్న మిగిలిన బాటిల్లను ఎత్తుకు వెళ్లేందుకు పోటీపడ్డారు. దొరికిన వాళ్లకు దొరికినంత అన్నట్టుగా.. బీరు బాటిళ్ల కోసం ఎగబడ్డారు. పగిలిన బాటిల్ల గాజు పెంకులు గుచ్చుకుంటాయి అన్న భయం కూడా లేకుండా.. బీరు బాటిల్లు ఎత్తుకెళ్లేందుకు పరుగులు తీశారు.అసలే వేసవికాలం కదా.. ఎత్తుకెళ్లిన రెండు బీర్లు ఫ్రిజ్లో పెడితే చిల్లుగా లాగించేవచ్చని ఎగబడ్డారు. అవసరమైన వాళ్ళు ఎత్తుకెళ్తుంటే.. వాళ్లని చూసినా మిగతా వాళ్ళు నోరెళ్లపెట్టారు. అనకాపల్లి డిపో నుండి నర్సీపట్నంకు బీరు లోడుతో వెళ్తుంది వ్యాన్. ఈ సమయంలో లారీ బోల్తా పడటంతో జరగాల్సినదంతా జరిగిపోయింది.

## యూపీలో ఒక కుటుంబం-ఒక గుర్తింపు కార్డు

లక్నో , జూన్ 06(తీన్మార్ న్యూస్):

ఉత్తర్ ప్రదేశ్ లో యోగీ ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలోని బీజేపీ సర్కార్ ఒక కుటుంబం-ఒక గుర్తింపు కార్డు పేరుతో ఓ కొత్త పథకం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ కుటుంబానికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు. వీటి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఇప్పటివరకూ 78 వేల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 33 వేలకు పైగా దరఖాస్తులకు ఇప్పటికే ఆమోదం తెలిపినట్లు యోగీ ప్రకటించారు. యూపీలోని ప్రతి కుటుంబంలో కనీసం ఓ సభ్యునికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు. ఒక కుటుంబం-ఒక గుర్తింపు పథకం కింద ప్రతి కుటుంబానికి ఈ ప్రత్యేక గుర్తింపును జారీ చేస్తున్నారు. రాష్ట్రంలో కుటుంబ యూనిట్ల ప్రత్యక్ష, సమగ్ర డేటాబేస్ ఏర్పాటు కోసం ఈ పథకం అమలు చేస్తున్నారు. ఈ డేటాబేస్ లబ్ధిదారులకు అందిస్తున్న పథకాల మెరుగైన నిర్వహణ, సకాలంలో అందజేయడం, పారదర్శక నిర్వహణ, అర్హులైన వ్యక్తులకు పథకం పూర్తి ప్రయోజనాన్ని అందించేందుకు జారీ చేస్తున్నారు.. అలాగే సాధారణ ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలను సరళీకృతం చేయడంలోనూ కుటుంబ కార్డు ఉపయోగపడుతుందని యోగీ సర్కార్ చెబుతోంది. కుటుంబ ఐడీల ద్వారా తీసుకున్న సమగ్ర డేటాబేస్ ఆధారంగా ఉపాధి కోల్పోయిన కుటుంబాలను గుర్తించి, వారికి ప్రాధాన్యతపై సరైన ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం చెబుతోంది. దీంతో ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా కుటుంబ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరుతోంది మునుపెన్నడూ లేని విధంగా ఆదిపురుష్ ఈవెంట్ వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న యోగీ ఆదిత్యనాథ్.. రాష్ట్రంలో ఇప్పటికే అభివృద్ధిని పరుగులు తీయించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో సంక్షేమంపైనా ఫోకస్ పెట్టడం ద్వారా ఓటర్లను ఆకట్టుకునేందుకు యోగీ ప్రయత్నాలు చేస్తున్నారు.

## మరింత ఆలస్యం కానున్న రుతుపవనాలు

చెన్నై, జూన్ 06(తీన్మార్ న్యూస్):

నైరుతి రుతుపవనాలు కేరళను ఇంకా తాకలేదు. జూన్? 7లోపు అవి కేరళలోకి ప్రవేశిస్తాయని వాతావరణశాఖ చెబుతోంది: నైరుతి రుతుపవనాల కోసం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. వాస్తవానికి ఆదివారం నాటికి రుతుపవనాలు కేరళను తాకుతాయని వాతావరణశాఖ అంచనా వేసింది. కానీ అలా జరగలేదు. ఇక ఇప్పుడు.. జూన్? 8లోపు నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయని భారత వాతావరణశాఖ (ఐఎండీ) వెల్లడించింది. అంటే ఇంకో 2 రోజుల సమయం ఉంది."రుతుపవనాలు ఆదివారం కేరళను తాకలేదు. మరో మూడు- నాలుగు రోజుల్లో అవి కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉంది. లక్షద్వీప్?తో పాటు దక్షిణ అరేబియా సముద్రం నుంచి రుతుపవనాలు కేరళవైపు కదిలేందుకు సానుకూల వాతావరణం ఏర్పడింది. అందుకే జూన్? 5,7 మధ్యలో రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకొచ్చు. ఈ నేపథ్యంలో కేరళవ్యాప్తంగా మంగళవారం ఉరుములతో కూడిన భారీ వర్షం పడొచ్చు," అని ఐఎండీ పేర్కొంది.సాధారణంగా.. నైరుతి రుతుపవనాలు ప్రతియేటా జూన్ 1కి అటు ఇటుగా కేరళను తాకుతాయి. గతేడాది మే 29నే కేరళలోకి రుతుపవనాలు వచ్చేశాయి. 2021లో జూన్? 3న, 2020లో జూన్? 1న, 2019లో జూన్? 8న, 2018లో మే 29.. రాష్ట్రాన్ని తాకాయి. ఈసారి జూన్ 4న రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని ఐఎండీ భావించింది. మళ్లీ ఇప్పుడు ఆ డేట్?ను మార్చింది. రుతుపవనాల కారణంగా అరేబియా సముద్రంలో వర్షాలు పడుతున్నాయి. కానీ వాటి ప్రభావం కేరళలో పెద్దగా కనిపించడం లేదు. అయితే ఆదివారం తర్వాత పరిస్థితులు మెరుగుపడ్డాయని వాతావరణశాఖ అభిప్రాయపడింది. కాగా.. ఈసారి సాధారణ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. 2023 నైరుతి రుతుపవనాలు.. జూన్? 3 నాటికి లక్షద్వీప్?కు పశ్చిమ భాగాన్ని తాకాయి. అక్కడి నుంచి కేరళవైపు కదిలేందుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడలేదు. అందుకే అవి ఆదివారం నాటికి కేరళలోకి ప్రవేశించలేదని వాతావరణశాఖ తెలిపినట్టు స్థానిక మీడియా సంస్థ పేర్కొంది.మరోవైపు రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవులు, కేరళ- మాహే ప్రాంతాల్లో ఉరుములతో కూడిన అతి భారీ వర్షాలు పడతాయని ఐఎండీ ఆదివారం హెచ్చరించింది. కోంకణ్- గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం, యానాం, తెలంగాణ, రాయలసీమ, కర్ణాటకలోనూ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి కారు దగ్ధం

యాదాద్రి, జూన్ 06(తీన్మార్ న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి (మం) వెంకటాపురం వద్ద రోడ్డుప్రమాదం జరిగింది.టీవీఎస్ ఎక్సల్ వాహనాన్ని ఓ కారు బలంగా ఢీకొట్టింది.ప్రమాదంలో టూ వీలర్ పై ఉన్న వ్యక్తి స్పాట్‌లోనే చనిపోగా,ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా దగ్ధమైంది.కారులో నుంచి ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రాయలసీమపై సైకిల్ గురి

తిరుపతి, జూన్ 06(తీన్మార్ న్యూస్):

ఏపీలో ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం దూకుడుగా వ్యవహరిస్తోంది. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఇటీవల మహానాడు రెండో రోజు టీడీపీ మినీ మేనిఫెస్టో ప్రకటించింది. అందులో 6 కీలక హామీలు ఉండగా, దసరా సమయానికి వచ్చే ఎన్నికలకు పూర్తి స్థాయి మేనిఫెస్టోను పార్టీ అధినేత చంద్రబాబు ప్రజల ముందుకు తీసుకురానున్నారు. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. రాయలసీమలో పాదయాత్ర పూర్తి కావస్తున్న సందర్భంగా నారా లోకేశ్ సీమ మొత్తానికి 3 కీలక హామీలను ప్రకటించనున్నారని తెలుస్తోంది. సీమకు చెందిన టీడీపీ నేతలతో చర్చించి చంద్రబాబు ఈ విషయాలను ఖరారు చేశారని సమాచారం.టీడీపీ మిషన్ రాయలసీమ పేరుతో నారా లోకేష్ త్వరలోనే సీమ ప్రజలకుగానూ మూడు హామీలు ఇవ్వనున్నారని తెలుస్తోంది. మిషన్ రాయలసీమ ప్రణాళికలో భాగంగా అన్నదాత ఆదాయం రెండింతలు చేయడం, నీటి వినియోగం ప్రతీ ఒక్కరి హక్కు, రాయలసీమను యువతకు ఉపాధి కేంద్రంగా మార్చుతామని యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రకటించనున్నారని సమాచారం. కడప మునిసిపల్ కార్పొరేషన్ లో రాజ రాజేశ్వరి కళ్యాణ మండపం వేదికగా జరగనున్న కార్యక్రమంలో లోకేష్ ఈ 3 హామీలపై ప్రకటన చేసే అవకాశం ఉంది. ఈ ప్రకటన వచ్చే వరకు ఇందులో ఏమైనా మార్పులు చేసే దిశగా పార్టీ కీలక నేతలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో కమలాపురం నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. చెన్నముక్కపల్లి విడిది కేంద్రంలో కమలాపురం నియోజకవర్గం తప్పెట్ల గ్రామానికి చెందిన సర్పంచ్ గడికోట శాంతి, భర్త సుధాకర్ రెడ్డి, గండిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచులు.. గాలి ప్రసాద్ రెడ్డి, దర్శన్ రెడ్డి, మిట్టపల్లికి చెందిన మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, గోనుమాకపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, అంబవరం మాజీ ఎంపీటీసీ ముంతా జానయ్య, సీనియర్ నేతలు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర రెడ్డి, దళిత నేతలు కొప్పుల జగన్, అనిల్, చంటితో పాటు పలువురు దళిత యువకులు సోమవారం లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు యువ నేత లోకేష్.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కమలాపురంలో గెలుపేలక్ష్యంగా టీడీపీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాక్షసపాలనను అంతమొందిస్తేనే కడప జిల్లా వాసులకు స్వేచ్ఛ కలుగుతుందన్నారు. సీఎం సొంత జిల్లాలోనే ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉందని, కడప జిల్లాలోనూ జగన్ పనైపోయిందని లోకేష్ వ్యాఖ్యానించారు. సీఎం జగన్ ను నమ్ముకున్నవారే వైసీపీ నుండి బయటకు వస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ జగన్ కు కడప జిల్లాలో ఎదురుగాలి వీచిందని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వారు లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. మిట్టపల్లికి చెందిన 20 కుటుంబాలు, గంగిరెడ్డిపల్లికి చెందిన 30 కుటుంబాలు, గోనుమాకులపల్లికి చెందిన 30 కుటుంబాలు, అలిదిన, పాయసంపల్లి, పడదుర్తి, చడిపిరాళ్లకు చెందిన ఎస్సీలు, ఎస్ఆర్ నగర్, జెబి నగర్ కాలనీ, ఉప్పర్పల్లికి చెందిన 40 కుటుంబాలు, తోలగంగనపల్లికి చెందిన 8 కుటుంబాల వారితో పాటు పలువురు టీడీపీలో చేరారు.

## ఏపీకి బీజేపీ జాతీయ నేతలు

విశాఖపట్టణం, జూన్ 06(తీన్మార్ న్యూస్):

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆంధ్రప్రదేశ్ పర్యటన వాయిదా పడింది. ఈ విషయాన్ని బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు వెల్లడించారు. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అమిత్ షా జూన్ 8న విశాఖకు రావాల్సి ఉంది. అయితే అమిత్ షా పర్యటన జూన్ 11వ తేదీకి వాయిదా పడిందని సోము వీర్రాజు తెలిపారు. దాంతో 11వ తేదీన విశాఖలో జరగనున్న అమిత్ షా బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో అమిత్ షా, జేపీ నడ్డాలతో భేటీ కావడంతో ఈ బీజేపీ నేతల ఏపీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది.ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనపై నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బీజేపీ అగ్రనేతలు ఏపీలో పర్యటించనున్నారు. మొదట హోంమంత్రి అమిత్ షా, తరువాత బీజేపీ అధ్యక్షుడు నడ్డా చెరో బహిరంగసభలో ప్రసంగించేలా ప్లాన్ చేసింది బీజేపీ. అయితే ఈ నెల 8వ తేదీన విశాఖపట్నం రావాల్సిన అమిత్ షా పర్యటన 11కు వాయిదా పడింది. మోదీ ప్రభుత్వం సాధించిన తొమ్మిదేళ్ల విజయాలపై బహిరంగసభ ఏర్పాటు చేస్తోంది ఏపీ బీజేపీ. ఈ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. అంతకు ఒకరోజు ముందే, జూన్ 10వ తేదీన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తిరుపతికి రానున్నారు. తిరుపతిలో పార్టీ నేతలు ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించనున్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ పై దృష్టి పెట్టాలని బీజేపీ అగ్రనేతలు నిర్ణయించుకున్నారని అందుకే ఇద్దరు అగ్రనేతలు మూడు రోజులలో ఏపీలో పర్యటించాలని భావిస్తున్నారు. బీజేపీ అగ్రనాయకత్వం తెలంగాణ విషయంలో చాలా సమావేశాలు నిర్వహిస్తోంది కానీ.. ఇంకా ఏపీ విషయంలో మాత్రం పూర్తి స్థాయిలో వ్యూహాలు ఖరారు చేయడం లేదు. ఎన్నికలు ముంచుకు వస్తున్న సమయంలో బీజేపీతో పొత్తుల కోసం రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్న ప్రచారం జరుగుతోంది. అంతా ఢిల్లీ స్థాయిలో ఏదో జరుగుతోందని చెబుతున్నారు కానీ రాష్ట్ర నేతలకు పెద్దగా సమాచారం ఉండటం లేదు. పొత్తుల విషయంలో హైకమాండ్ దే తుది నిర్ణయమని.. వారు ఏం చెబితే దాన్ని పాటిస్తామని రాష్ట్ర నేతలు అంటున్నారు. ఇప్పటికే తాము జనసేనతో మాత్రమే ఉన్నామంటున్నారు. ఏపీ బీజేపీ నేతలు పార్టీని బలోపేతం చేసుకునేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. హైకమాండ్ నిర్దేశించిన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారు. గతంలో ఆరేడు వేల స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించిన బీజేపీ.. ఇటీవల ప్రజా చార్జిషీట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పెద్ద ఎత్తున బీజేపీ ప్రభుత్వ విజయాలను కూడా ప్రచారం చేశారు. తాజాగా .. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టి 9 ఏళ్లయిన సందర్భంగా నవ వసంతాలు – నవ కుసుమాల పేరిట తొమ్మిది విజయాలను భారీ స్థాయిలో ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో గత నెల 30 వతేదీ నుంచి ఈ ప్రచారం ప్రారంభమయింది.

# వారాహి యాత్రపైనే కోటి ఆశలు

రాజమండ్రి, జూన్ 06(తీన్మార్ న్యూస్):

'ప్రజాభిమాన్ని సంపాదించే అవకాశం అరుదుగా కోట్లల్లో ఒక్కరికే వస్తుంది. ఆ అవకాశం వారాహి యాత్ర ద్వారా పవన్ కల్యాణ్‌కి వచ్చింది. ఈ యాత్రలో ఆయన ప్రతి సామాజిక వర్గాన్ని, అన్ని వృత్తుల వారిని కలవాలి..' పీపుల్స్ పల్స్ రీసెర్చర్ జి.మురళీకృష్ణ విశ్లేషణ, అభిప్రాయం.ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూస్తా', 'వైఎస్సార్సీపీ విముక్త పాలనే లక్ష్యం'.. ఈ రెండు ప్రకటనలు చేసిన తర్వాత జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గురించి, ఆయనలో వచ్చిన పరిపక్వత గురించి ఆలోచించేలా చేశాయి. ఆంధ్ర రాజకీయాల్లో తన పాత్ర ఏంటో పవన్ అర్థం చేసుకున్నారు. అందుకే, ముందు ఓట్లు, సీట్లు తేవాలని, తర్వాతే ముఖ్యమంత్రి పదవి అడగాలని జనసేన కార్యకర్తలకు కొంతకాలంగా వివరంగా చెప్తున్నారు.ఈ సంవత్సరం మొత్తం పొత్తులపై తన వైఖరిని, రాబోయే కాలంలో తన రాజకీయ లక్ష్యాన్ని వివరిస్తూ కార్యకర్తలను మానసికంగా ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేస్తున్నారు. ఇదే విషయమై ఇప్పుడు ఆయన ప్రజలనూ ఒప్పించేలా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా జనసేన సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తలపెట్టిన వారాహి యాత్ర ఈ నెల 14న అన్నవరంలోని సత్యనారాయణ స్వామి సన్నిధి నుంచి ప్రారంభం కాబోతుంది. యాత్ర పేరిట జనంలోకి వెళ్తున్న జనసేనానికి ఇదొక అగ్నిపరీక్ష..మొదటి విడతలో అన్నవరం నుంచి భీమవరం వరకు పదకొండు నియోజకవర్గాల్లో ఈ యాత్ర ఉంటుంది. దీన్ని బట్టి చూస్తే పవన్ ముందుగా తనకు పట్టున్న ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో విడతలవారీగా యాత్ర చేయనున్నారు. 2009లో పవన్ అన్నయ్య చిరంజీవి ప్రజారాజ్యం పార్టీకి, 2019లో పోటీ చేసిన తన జనసేన పార్టీకి అత్యధిక ఓట్లు కూడా గుంటూరు నుంచి విశాఖపట్నం మధ్య ఉన్న ఈ ప్రాంతంలోనే వచ్చాయి.కర్ణాటకలో జేడీ(ఎస్) తనకు పట్టున్న ఓల్డ్ మైసూర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టుగానే, జనసేన కూడా తన బలమేంటో గుర్తించి, తనకు పట్టున్న ప్రాంతంపైనే దృష్టి పెట్టడటం ఆ పార్టీకి శుభ పరిణామమే. కానీ ఇక్కడ ఒక చిక్కుముడి కూడా ఉంది. ఇతర ప్రాంతాలతో పోలిస్తే గోదావరి జిల్లాల్లో కుల వైషమ్యాలు చాలా ఎక్కువ. ఈ సున్నితమైన అంశంలో జోక్యం చేసుకోవడం అంత సులభం కాదు. కాబట్టి కులాల మధ్య ఐక్యత సాధించడానికి జనసేనాని పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు రాకపోతే, యాత్ర లక్ష్యం దారితప్పి గమ్యం చేరడం కష్టంగా మారొచ్చు!కులాల వారిగా ఆత్మీయ సమ్మేళనాలు పెట్టి ఉత్తరప్రదేశ్‌లో బ్రాహ్మణులు, దళితుల మధ్య ఐక్యత సాధించిన మాయావతి 2007లో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించారు. ఇదే సూత్రాన్ని జనసేన కూడా గోదావరి జిల్లాల్లో అనుసరించాలి. స్థానికంగా ఉండే అన్ని వర్గాల వారిని పవన్ కల్యాణ్ కలుపుకుంటూ వెళ్తూ ముందుకు సాగుతారని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఇక్కడ కేవలం మాట్లాడితే సరిపోదు. వారి మధ్య సఖ్యత తీసుకురావడానికి భరోసా ఇవ్వాలి. తమ పార్టీ అందరితో కలిసి ఉంటుందనే సామాజిక భావనను వారిలో పెంపొందించాలి. ఆయా వర్గాలకు తను ఏ విధంగా న్యాయం చేస్తారో వివరించాలి. జనసేన ఏడు సిద్ధాంతాల్లో ముఖ్యమైన 'కులాలను కలిపే ఆలోచనా విధానం' 'మతాల ప్రసావన లేని రాజకీయం' అంశాలను జనసేన క్షేత్ర స్థాయిలో ఎలా అమలు పరచగలదనేది ఈ యాత్రతో స్పష్టమవుతుంది. కాపు సామాజిక వర్గం వారు యాత్రలో కచ్చితంగా పవన్ కల్యాణే సీఎం కావాలని నినాదాలిస్తారు. వారు అలా ఆశించడంలో కూడా తప్పు లేదు. కానీ ఈ సవాల్‌ని అధిగమించి వారికి నచ్చచెప్పి అన్ని వర్గాలను తన వైపు తిప్పుకోవాల్సిన బరువైన బాధ్యత జనసేనానిపై ఉంది.అధికార వైఎస్సార్సీపీని తిట్టడానికే అయితే ఈ వారాహి యాత్ర వల్ల ఏ ఉపయోగమూ ఉండదు. వైఎస్ఆర్సీపీ పాలన వల్ల అష్ట కష్టాలు పడుతున్న ప్రజలకు వాటిని పవన్ యాత్రలో మళ్లీ ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు. ప్రజలను ఆ కష్టాల నుండి గట్టెక్కించడానికి జనసేన దగ్గర ఎలాంటి ప్రణాళికలున్నాయి? వాటిని ఎలా అమలు చేస్తారనేదే ఈ యాత్ర లక్ష్యం కావాలి. జనసేన చెప్పుకుంటున్నట్టుగా ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం ఈ మూడు నినాదాలను ఎలా జోడిస్తారు? ఎలా ఈ మూడు లక్ష్యాలను సమతుల్యంలో నెరవేరుస్తారో పవన్ తన యాత్రలో ప్రజలకు వివరించాలి.ఇప్పటికే టీడీపీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టో జగన్ అందిస్తున్న నగదు బదిలీకి కొనసాగింపుగానే కనిపించింది. కొంచెం కూడా కొత్తదనంలేని ఆ మేనిఫెస్టోలో రాష్ట్ర గతిని, ప్రగతిని మార్చే అద్భుతాలేమీ లేవు. ప్రజలు అభివృద్ధిని, ఉద్యోగాలను, మౌలిక సదుపాయాలను కోరుకుంటున్న తరుణంలో దాని కోసం ప్రత్యేకంగా జనసేన ఇప్పుడేం చేయగలనేది ప్రశ్న. టీడీపీతో పొత్తుపెట్టుకుని 'కామన్ మినిమమ్ ప్రోగ్రాం' ద్వారా యూపీఏ-1లో కమ్యూనిస్టులు పోషించిన పాత్రను జనసేన పోషించగలదని చెప్పేందుకు కూడా ఈ యాత్రను జనసేన పూర్తిగా ఉపయోగించుకోవాలి. టీడీపీ ప్రకటించిన మిని మేనిఫెస్టోని సైతం మార్చగల శక్తి సామర్థ్యాలు తమ పొత్తుకు ఉంటుందని జనసేనాని ప్రజల్లో నమ్మకం కలిగించాలి.ప్రతి నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ రెండు రోజుల పాటు ఉండేలా యాత్రకు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. స్వయంగా ప్రజల బాధలను తెలుసుకునేందుకు, క్షేత్ర స్థాయి పరిస్థితులను స్వయంగా అంచనా వేసేందుకు ఆయనకు ఇది అందివచ్చిన సదావకాశం. గజమాలలు, జగన్‌పై తిట్ల దండకంతో సమయం వృథా చేయకుండా ఈ రెండు రోజుల్లో ఆయన 80 శాతం సమయాన్ని స్థానిక సమస్యలు, 10 శాతం రాష్ట్ర సమస్యలపై, 10 శాతం అధికార పార్టీ వైఫల్యాలపై మాట్లాడుతూ వాటికి పరిష్కారాలను సూచిస్తే మంచిది. స్థానిక సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపుతామో అక్కడే వివరించాలి. దీనికోసం పవన్ కల్యాణ్ బృందం స్థానిక సమస్యలపై లోతుగా పరిశోధన చేసి సరైన పరిష్కారాలతో రోజువారి నివేదికలు అందిస్తూ ఓటర్ల మనసు గెలుచుకోగలిగితే యాత్ర లక్ష్యం నెరవేరి 'వారాహి' విజయవంతం అవుతుంది.యాత్రలో భాగంగా రోజూ ఉదయం 9 గంటలకు ప్రజా వినతులు స్వీకరించి, పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా మాట్లాడతారని కూడా చెప్పారు. అయితే గతంలో నిర్వహించిన జనవాణిలో కూడా పవన్ వినతులు స్వీకరించారు. సమస్యలపై వచ్చిన వినతుల ఆధారంగా ఏదైనా కార్యాచరణ ప్రకటిస్తారా? వినతులకు పరిష్కారం చూపించేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేస్తారు? భవిష్యత్తులో తమ ప్రభుత్వం వస్తే ఆ సమస్యలకు ఎలాంటి పరిష్కారం లభిస్తుంది? వంటి విషయాల్లో కూడా ఈ యాత్ర ద్వారా ప్రజలకు ఒక స్పష్టత వస్తుంది. యాత్రలో రోజూ స్థానిక జనసైనికులు, వీర మహిళలతో పార్టీ బలోపేతం మీద దిశానిర్దేశం ఉంటుందని కూడా చెప్తున్నారు. పార్టీ నిర్మాణ లోపాల వల్ల గత పదేళ్లలో జనసేనానితో కలిసి దగ్గరగా పని చేసే అవకాశం రాలేదు. ఈ యాత్ర ద్వారా పవన్ కార్యకర్తలతో అనుబంధం పెంచుకోవాలి. తాను అందరి వాడినని పవన్ ఈ యాత్ర ద్వారా తెలియజేయాలి. 2019లో జనసేన పార్టీ నిర్మాణం సరిగ్గా లేదు. అప్పుడు జనం లక్షలాదిగా తరలివచ్చినా, ఆ సంఖ్య ఓట్లుగా మారలేదు. కానీ, ఈసారి గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో జనసేనకు బూత్ లెవల్ నుంచి నాయకులు ఉన్నారు. పార్టీ నిర్మాణం వల్ల బలంగా మారిన నెట్వర్క్‌ని ఉపయోగించుకొని తాను పార్ట్‌టైమ్ పొలిటీషియన్ కాదనే గట్టి సందేశాన్ని పవన్ ఈసారి అందిస్తారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.విభజన హామీలు తీర్చడంలో బీజేపీ, విభజన హామీల కోసం కొట్లాడటంలో టీడీపీ, జనసేన, వైఎస్సార్సీపీ విఫలం కావడంతో ప్రజలు కోపంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జనంలోకి వస్తున్న పవన్, బీజేపీతో ఎందుకు జత కట్టారో కూడా చెప్పాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. జనసేన అధికారంలోకి వస్తే విభజన హామీల అమలుకు ఏం చేస్తారో కూడా చెప్పాలి. అదే మాటను బీజేపీతోనూ చెప్పించాలి. అప్పుడే జనసేనానిపై విశ్వసనీయత పెరుగుతుంది. ఇక ప్రజల దగ్గరికి ఏ నాయకుడు వచ్చినా ఆహ్వానించాల్సిందే. ప్రజలను చదివినవాళ్లే చరిత్రలో గొప్ప నాయకులుగా పేరు సంపాదించుకున్నారు. ప్రజాభిమాన్ని సంపాదించే అవకాశం అరుదుగా కోట్లల్లో ఒక్కరికే వస్తుంది. ఆ అవకాశం వారాహి యాత్ర ద్వారా పవన్ కల్యాణ్‌కి వచ్చింది. ఈ యాత్రలో ఆయన ప్రతి సామాజిక వర్గాన్ని, అన్ని వృత్తుల వారిని కలవాలి. వారాహి దిగి స్థానిక ప్రజలతో మమేకమై, వారు ఎలా ఆలోచిస్తున్నారు? వారి సమస్యలు ఏంటో, వారి ఆకాంక్షలు ఏంటో తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. జనహితం కోసం జనసేన ఏం చేస్తుందో చాటి చెప్పాలి. ఈ యాత్ర జనహితార్థం జరిగితేనే 'జనసేనాని యాత్రకు జనం వస్తారు కానీ, ఓట్లుపడవు' అనే ముద్ర చెరిగిపోతుంది. అప్పుడే జనసేన కల నిజమవుతుంది ...ఈ యాత్ర జనహిత యాత్రగా మారుతుంది.

# అంతు చిక్కని భేటీ రహస్యం..


విజయవాడ, జూన్ 06(తీన్మార్ న్యూస్):

టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీలో పర్యటించడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. శనివారం రాత్రి బీజేపీ పెద్దలు అమిత్ షా, జేపీ నడ్డాలతో చంద్రబాబు సమావేశం అయ్యారు.: ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీలో బీజేపీ నేతలతో భేటీ అయ్యారు. శనివారం రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాల పాటు పలు అంశాలపై చర్చించారు. 2018లో ఎన్డీయే కూటమి నుంచి బయటికొచ్చిన తర్వాత అమిత్‌షాతో చంద్రబాబు భేటీ అవ్వడం ఇదే తొలిసారి. త్వరలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్న సందర్భంలో చంద్రబాబు... బీజేపీ నేతలతో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. టీడీపీ ఎంపీలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, రామ్మోహన్ నాయుడు, మాజీ ఎంపీ కంభంపాటి రామమోహనరావులతో కలిసి శనివారం సాయంత్రం ఢిల్లీకి వచ్చిన చంద్రబాబుకు ఎయిర్ పోర్టులో వైసీపీ ఎంపీ రఘురామకృష్ణరాజు స్వాగతం పలికారు. అనంతరం వీరంతా ఎంపీ గల్లా జయదేవ్ నివాసానికి చేరుకున్నారు. రాత్రి 8.55 గంటలకు చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నివాసానికి వచ్చారు. కొద్దిసేపటికే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అక్కడికి వచ్చారు. వీరు ముగ్గురు రాత్రి 9.49 గంటల వరకు వివిధ అంశాలపై చర్చించారు. ఏపీలో పొత్తులపై ఈ సమావేశంలో చర్చించారా? భవిష్యత్తులో కలిసి పనిచేయడంపై సమాలోచనలు చేశారా? అనే విషయం తెలియాల్సి ఉంది.తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో చంద్రబాబు ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలతో భేటీ అవ్వడంతో చర్చ మొదలైంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మళ్లీ పాత మిత్రులను ఎన్డీయే కూటమిలోకి బీజేపీ ఆహ్వానిస్తుందని సమాచారం. అధికారంలో లేని చంద్రబాబు బీజేపీ పెద్దలను కలవడంపై రాజకీయ భేటీగా విశ్లేషకులు భావిస్తున్నారు. సీఎం జగన్ ఇటీవల ఢిల్లీ పర్యటనకు వచ్చారు. ఈ పర్యటనలో కేంద్రంలోని పెద్దలను కలిశారు. ఏపీకి సంబంధించిన నిధులు, విభజన సమస్యలు, అమరావతి, పోలవరం లాంటి అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం జగన్ చర్చించారు. అయితే ఇటీవల అమిత్ షా భేటీ అయిన సీఎం జగన్... టీడీపీని ఎన్డీయేలోకి ఆహ్వానించవద్దని, అవసరమైతే వైసీపీ ఎన్డీయే కూటమిలోకి చేరుతోందని హామీ ఇచ్చారని ప్రచారం జరిగింది. కానీ సీఎం జగన్ వెళ్లిన వారం వ్యవధిలోనే చంద్రబాబు ఢిల్లీ వెళ్లి బీజేపీ కీలక నేతలతో భేటీ అవ్వడంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.ఏపీలో బీజేపీ, జనసేన పొత్తు కొనసాగుతోంది. ఇటీవల ఢిల్లీ వెళ్లిన జనసేన అధినేత పవన్.... ఏపీలో పొత్తులపై బీజేపీ అధిష్ఠానంతో మాట్లాడారు. జనసేన, బీజేపీ కూటమిలోకి టీడీపీని ఆహ్వానిస్తే మరింత బలం చేకూరుతోందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా వైసీపీ విముక్త ఏపీ అంటూ ప్రకటన చేసిన పవన్....బీజేపీతో కలిసి ఉంటామని స్పష్టం చేస్తున్నారు. అయితే సీఎం జగన్ ఎన్డీయేలో చేరకపోయినా... ముందునుంచి బీజేపీకి బయటనుంచి సపోర్టు చేస్తున్నారు. పార్లమెంట్ లో కీలక బిల్లులకు వైసీపీ ఎంపీలు మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రత్యక్ష పొత్తు లేకపోయినా.. వైసీపీ ఎన్డీయేలో భాగస్వామిగా మెలుగుతోంది. ఈ తరుణంలో చంద్రబాబు మరోసారి బీజేపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నించడంతో వైసీపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి. టీడీపీతో పొత్తు పెట్టుకుంటే ఏపీలో బీజేపీకి కలిసొచ్చే అంశమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు. కానీ బీజేపీ అధిష్ఠానం వైసీపీ వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ సమయంలో చంద్రబాబు ఢిల్లీలో పర్యటించడంతో... పొత్తులపై చర్చ జరిగి ఉంటుందన్న ప్రచారం లేకపోలేదు. త్వరలో ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోబోతుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో చంద్రబాబు ఢిల్లీ టూర్ సక్సెస్ 2014 కాంబో మళ్లీ రిపీట్ కానుంది

# రేపే చేప ప్రసాదం పంపిణీ

హైదరాబాద్ , జూన్ 06(తీన్మార్ న్యూస్):

చేప ప్రసాదం ఏ 171 ఏళ్లు.. మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆస్తమా రోగులకు చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు బత్తిని కుటుంబ సభ్యులు అంతా సిద్ధం చేశారు. ఈ నెల 8న సాయంత్రం 6 గంటల నుంచి 9వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు చేప ప్రసాదం పంపిణీ కొనసాగుతుందని బత్తిని హరినాథ్ గౌడ్ తెలిపారు. చేప ప్రసాదం తయారీలో భాగంగా ఈ నెల 7న ఉదయం 11 గంటలకు దూద్‌బౌలిలోని ఆయన స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం, బావి పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం 8వ తేదీ సాయంత్రం దూద్‌బౌలిలోని స్వగృహంలో కుటుంబ సభ్యులంతా చేప ప్రసాదాన్ని తీసుకున్న అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పంపిణీ ప్రారంభమవుతుంది. కాగా.. చేప ప్రసాదానికి 171 ఏళ్ల చరిత్ర ఉందని బత్తిని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ప్రతి ఏడాది పాతబస్తీ దూద్‌బౌలిలోని తమ స్వగహంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చేప ప్రసాదాన్ని తయారు చేస్తారు.ఇంటి బావిలోని నీటితోనే ఈ చేప ప్రసాదాన్ని తయారు చేయడం ఆనవాయితీగా వస్తోంది. పూర్వీకుల నుంచి ఈ బావిలోని నీటినే వాడుతున్నారు. ఇప్పటికీ ఈ బావిలో నీరు సమృద్ధిగా ఉంది.మొదట్లో 50 కిలోల వరకు తయారు చేసిన చేప ప్రసాదం ప్రస్తుతం 3.5 క్వింటాళ్లకు చేరిందని బత్తిని కుటుంబ సభ్యులు తెలిపారు. మొన్నటి వరకు చేప మందుగా ప్రాచుర్యం పొందగా.. ప్రస్తుతం చేప ప్రసాదంగా మారింది. భారత తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ సైతం చేప ప్రసాదం కోసం ఇక్కడికి వచ్చారని బత్తిని కుటుంబ సభ్యులు చెబుతున్నారు?మూడు రకాలు?చేప మందును మూడు రకాలుగా తయారు చేస్తారు. చేపతో ఇచ్చే మందు, బెల్లంతో ఇచ్చే మందు, కార్తె మందు. 2 నుంచి 3 అంగుళాల కొరమీను చేపతో ఇచ్చే ప్రసాదాలు 10 గ్రాములుంటుంది. 30 గ్రాములు కలిగిన కార్తె మందును మూడు డోసులుగా 45 రోజుల పాటు వాడాలి. 15, 30,45 రోజుల్లో కార్తె మందును వాడాలి. చేపతో మింగడం ఇష్టం లేని వారికి బెల్లం ప్రసాదాన్ని అందజేస్తారు. నిజానికి చేపతో తీసుకునే ప్రసాదమే సత్ఫలితాలిస్తుందని చెబుతున్నారు.రెండు గంటలకు ముందుగా.. చేప ప్రసాదం స్వీకరించే ముందు రెండు గంటల వరకు ఎలాంటి ఆహార పదార్థాలతో పాటు నీటిని కూడా స్వీకరించరాదని బత్తిని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. చేప ప్రసాదం స్వీకరించిన అనంతరం గంటన్నర వరకు కూడా ఆహారం, నీరు తీసుకోవద్దు.బత్తిని వీరన్న గౌడ్‌తో ప్రారంభం.. బత్తిని వంశ పూర్వీకులైన వీరన్న గౌడ్, శివరాంగౌడ్‌ల నుంచి చేప ప్రసాదం పంపిణీ కొనసాగుతోంది. వీరి మూడో తరమైన శంకరయ్య గౌడ్ హయాంలో చేప ప్రసాదం పంపిణీ ఎక్కువ ప్రాచుర్యం పొందింది. అనంతరం మూడు తరాలుగా చేప ప్రసాదం కొనసాగుతూనే ఉంది?ఔషధ గుణాలు కలిగిన ప్రసాదాన్ని చేప నోటిలో పెట్టి మింగడంతో అది కదులుతూ గొంతు ద్వారా జీర్ణాశయంలోకి వెల్లి జీర్ణకోశాన్ని శుభ్రం చేస్తుందంటున్నారు. అంతేకాకుండా నేరుగా జీర్ణాశయంలో జీర్ణం అవుతుండడంతో చేప ప్రసాదం త్వరగా రక్త ప్రసరణలో కలిసి శ్వాసకోశ సంబంధ వ్యాధులను తగ్గిస్తుందంటున్నారు బత్తిని సోదరులు.అప్పట్లో అక్కడ.. ఇప్పుడు ఇక్కడ.. పూర్వీకుల నుంచి 1996 వరకు పాతబస్తీ దూద్‌బౌలిలో పంపిణీ అయిన చేప ప్రసాదం.. 1997లో పాతబస్తీలో జరిగిన మతకలహాల కారణంగా నిజాం కాలేజీ గ్రౌండ్‌కు మారింది. 1998లో అప్పటి ప్రభుత్వం పంపిణీ కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను కేటాయించింది. అనంతరం చేప ప్రసాదం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2012లో బత్తిని మృగశిర ట్రస్ట్‌కు కేటాయించిన కాటేదాన్‌లోని ఖాళీ స్థలంలో కాకుండా పక్కనే ఉన్న మరో ఖాళీ స్థలంలో పంపిణీ జరిగింది. పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఒకరు మృతి చెందడంతో పాటు పలువురు తీవ్ర గాయాలకు గురయ్యారు. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2013లో తిరిగి పంపిణీ కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీకి అనుమతించింది. దీంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా చేప ప్రసాదం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోనే కొనసాగుతూ వస్తోంది. ఈసారి కూడా ఇక్కడే చేప ప్రసాదం పంపిణీ జరగనుంది. ఇందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు.



# ఇన్‌స్టాలో మహేశ్ బాబు సందడి

సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సందడి చేశారు. పార్టీలకు దూరంగా ఉండే ఆయన భార్యతో నమ్రతతో కలిసి ఓ వేడుకలో సందడి చేశారు. ఆ ఫొటోలనే ఇన్‌స్టాలో షేర్ చేశారు. అయితే జనరల్‌గా ఆయన ఏదైనా కార్యక్రమానికి అటెండ్ అయితే వాటి గురించి ఎప్పుడూ పెద్ద ప్రస్తావించారు. ఫ్యామిలీ ట్రిప్‌లు, పిల్లలు, సినిమాలకు సంబంధించిన విషయాలనే ఆయన సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. తాజాగా ఓ ఈవెంట్‌కు తన భార్య నమ్రతతో కలిసి వెళ్లిన ఆయన సంబంధిత ఫొటోలను షేర్ చేసి చాలా ఎంజాయ్ చేసినట్లు 'ఫుల్ ఫన్ నైట్' అని పేర్కొన్నారు. అంతకు మించి వివరాలేమీ చెప్పలేదు. అయితే ఆ ఫొటోలో మహేశ్ లుక్ మాత్రం అభిమానుల్ని, నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది.



# తల్లి కాబోతున్న నటి స్వర భాస్కర్



బాలీవుడ్ నటి స్వర భాస్కర్ తల్లి కాబోతుంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ప్రకటించింది. తన సోషల్ మీడియాలో బేబీ బంప్ ఫొటోలను షేర్ చేసింది. అక్టోబర్‌లో తన మొదటి బిడ్డను స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది. తమ కుటుంబంలోనికి కొత్త వ్యక్తి కోసం ఎదురుచూస్తున్నానని తెలిపింది. దీంతో ఆమెకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సమాజ్ వాదీ పార్టీ నేత ఫహద్ జిరార్ అహ్మద్‌ను స్వర భాస్కర్ 2023 ఫిబ్రవరి 16న సీక్రెట్‌గా వివాహం చేసుకుంది.తన భర్తతో ఏర్పడిన పరిచయం నుంచి పెళ్లి వరకు సాగిన జర్నీని ఓ షార్ట్ వీడియో ద్వారా అభిమానులతో పంచుకుంది. ఫహద్.. సమాజ్‌వాదీ పార్టీ మహారాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడగా ఉన్నారు. 2019లో ఢిల్లీలో జరిగిన సిఏఏ నిరసనల సమయంలో ఈ జంట కలుసుకున్నారు. అలా వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి పెళ్లికి దారి తీసింది.

# 'పుష్ప-2'పై భారీ అంచనాలు




రూ.65 కోట్లకు ఆడియో రైట్స్ అమ్మకం 'పుష్ప' చిత్రం సాధించిన విజయంతో 'పుష్ప-2'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అంచనాలను మించేలా అవుట్‌పుట్ ఇవ్వడానికి సుకుమార్ కృషి చేస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. డిసెంబర్‌లో చిత్రాన్ని విడుదల చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే ఈ చిత్రంపై రికార్డులు వేట మొదలైపోయింది. ఆడియో రైట్స్ విషయంలో పుష్ప 2 సరికొత్త రికార్డ్ సృష్టించింది. పుష్ప సినిమా సక్సెస్ ఆడియో ఎంత పాత్ర వహించిందో తెలిసిందే! ఇప్పుడు 'పుష్ప 2' ఆడియో రైట్స్ రికార్డు ధరకు అమ్ముడుపోయాయి. టీ సిరీస్ సంస్థ అన్ని భాషల ఆడియో రైట్స్‌ను దాదాపుగా తీసుకున్నట్లు సమాచారం. సుమారు రూ.65 కోట్లకు కొనుగోలకు చేసినట్టు ట్రేడ్ వర్గాల నుంచీ చెబుతున్నాయి. ఇండియన్ సినిమా హిస్టరిలో ఇదే రికార్డ్‌గా చెబుతున్నారు. ప్రపంచ స్థాయిలో విజయం సాధించిన 'ఆర్.ఆర్.ఆర్'కు. రూ.30 కోట్లే వచ్చాయి. వాటితో కంపేర్ చేస్తే 'పుష్ప' రెట్టింపు ధరను సొంతం చేసుకొన్నట్టే.

# బికినీలో సరదా తీర్చుకున్న అనసూయ



టీవీ యాంకర్‌గా కెరీం ను మొదలు పెట్టి.. ఆరంభంలోనే బుల్లితెరపైనే సందడి చేసి.. దాదాపు ఐదారేళ్లుగా సినిమా నటిగానే ఎక్కువగా ప్రభావాన్ని చూపిస్తూ సాగిపోతోంది టాలెంటెడ్ లేడీ అనసూయ భరద్వాజ్. అంతేకాదు ఏక కాలంలోనే వరుస పెట్టి మూవీల మీద మూవీలు చేస్తూ ఓ రేంజ్లో సత్తా చాటుతోంది. ఫలితంగా ఏమాత్రం తీరిక లేకుండానే ఫుల్ బిజీగా గడుపుతోంది. గతంలో కంటే ఈ మధ్య కాలంలో అనసూయ భరద్వాజ్ మరింత బోల్డుగా వ్యవహరిస్తోంది. మరీ ముఖ్యంగా సోషల్ మీడియాలో ఈ భామ యమ హడావిడి చేస్తూ కుర్రకారును ఉర్రూతలూగిస్తోంది. ఇందులో భాగంగానే తరచూ తన హాట్ హాట్ ఫొటోలు వీడియోలను షేర్ చేస్తోంది. తద్వారా తన అందాలను ఆరబోస్తోంది. తాజాగా అనసూయ బికినీ ట్రీట్తో మాయ చేసింది. వరుస షెడ్యూళ్లతో ఫుల్ బిజీగా గడుపుతోన్న అనసూయ భరద్వాజ్.. తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భర్త సుశాంక్ భరద్వాజ్‌తో కలిసి బ్యాంకాక్ టూర్‌కు వెళ్లింది. అక్కడ పెళ్లిరోజును ఈ అమ్మడు బీచ్‌లో జరుపుకుంది. ఈ సందర్భంగా వైట్ కలర్ టూ పీస్ బికినీలో అనసూయ కొన్ని ఫొటోలు వీడియోలను షేర్ చేసింది. తద్వారా అందాలను ఆరబోసేసింది. ఊహించని విధంగా అనసూయ షేర్ చేసిన ఈ బికినీ ఫొటోలకు ఆశించిన స్థాయిలో స్పందన దక్కలేదు. పైగా కొందరు భిన్నమైన కామెంట్స్ చేశారు.

# శృంగార దేవతగా తమన్నా..!

జీ కర్దా వెబ్ సీరిస్‌లో రెచ్చిపోయిన మిల్క్ బ్యూటీ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు రెండు దశాబ్దాలు కాబోతున్న నేపథ్యంలో ఈ అమ్మడికి ఆఫర్లు కాస్త తగ్గాయి. గతంలో మాదిరిగా యంగ్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కడం లేదు. ప్రస్తుతం ఈమె చేస్తున్న పెద్ద సినిమా భోళా శంకర్ మాత్రమే. అయినా కూడా ఈ అమ్మడు పారితోషికం విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు అంటూ ఆ మధ్య మీడియాలో కథనాలు వచ్చాయి. తాజాగా తమన్నా 'జీ కర్దా' అనే వెబ్ సిరీస్ లో నటించింది. అమెజాన్ లో జూన్ 15 న స్ట్రీమింగ్ అవ్వబోతున్న ఈ అడల్ట్ కంటెంట్ వెబ్ సిరీస్ లో తమన్నా అందాలతో తన అభిమానులను ఆశ్చర్యపర్చబోతుంది. కెరీర్ ఆరంభం నుండి కూడా తమన్నా స్కిన్ షో చేస్తూ మంచి పాపులారిటీని తెచ్చుకున్న విషయం తెల్సిందే. ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఇన్నాళ్ల లో ఎప్పుడు కూడా ఈ రేంజ్ లో శృంగార సన్నివేశాల్లో తమన్నాను చూడలేదు అంటూ జీ కర్దా ట్రైలర్ చూసిన నెటిజన్స్ మరియు తమన్నా అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో జీ కర్దా సిరీస్ యొక్క తమన్నా తాలూకు స్క్రీన్ షాట్స్ వైరల్ అవుతున్నాయి. తమన్నా ను వెబ్ సిరీస్ కోసం మరీ ఇంతగా చూస్తామని అనుకోలేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి అందాల ఆరబోతతో తమన్నా జీ కర్దా సిరీస్ యొక్క వేడి పెంచింది. ముందు ముందు ఈమె ఇదే స్థాయిలో సిరీస్ ల్లో కుమ్మేస్తుందేమో చూడాలి.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM